

# ప్రజాస్ఫూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | బుధవారం 19-03-2025 | సంపుటి - 22 | సంచిక - 326 | రూ : 4 | పేజీలు : 8


## సునీత వచ్చేసింది

- సురక్షితంగా భూమికి చేరిన భారత సంతతి వ్యోమగామి
- ఆమెతోపాటు తిరిగొచ్చిన విల్మోర్, మరో ఇద్దరు వ్యోమగాములు
- ఫ్లోరిడా తీరంలో సాఫీగా దిగిన క్రూ డ్రాగన్

కేప్ కెనావెరాల్: మహా ఉత్కంఠకు తెరపడింది. సుదీర్ఘ నిరీక్షణ ఫలించింది. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్)లో 9 నెలలుగా చిక్కుకుపోయిన భారత సంతతి వ్యోమగామి సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్ ప్రపంచమంతా ఊపిరి బిగబట్టి చూస్తున్నవేళ.. భారత కాలమానం ప్రకారం బుధవారం తెల్లవారుజామున 3:27 గంటలకు అమెరికాలోని ఫ్లోరిడా తీరంలో సాగర జలాల్లో దిగారు. స్పేస్ఎక్స్‌కు చెందిన క్రూ డ్రాగన్ 'ఫ్రీడమ్'.. వారిని సురక్షితంగా పుడమికి తీసుకొచ్చింది. సునీత, విల్మోర్‌లతోపాటు నాసాకు చెందిన కమాండర్ నిక్ హేగ్, రష్యా వ్యోమగామి అలెగ్జాండర్ గోర్బునోవ్ కూడా ఐఎస్ఎస్ నుంచి ఇదే వ్యోమనౌకలో పుడమికి చేరుకున్నారు. అంతకుముందు ఐఎస్ఎస్ నుంచి భూమికి వీరి ప్రయాణం నిర్దేశిత పరామితులకు అనుగుణంగా సాఫీగా సాగింది. కేవలం 8 రోజుల యాత్ర కోసం నిరుడు జూన్ 5న ఐఎస్ఎస్‌కు వెళ్లిన

తరువాయి 2లో



## రూ.3 లక్షల కోట్లకు పైనే పద్దు!



- గ్యారంటీ హామీలకు భారీగా నిధులు?
- నీటిపారుదల, వ్యవసాయం, విద్య, ఇంధన శాఖలకు అధిక ప్రాధాన్యం
- నేడు శాసనసభలో బడ్జెట్ ప్రవేశపెట్టనున్న ఆర్థికమంత్రి భట్టి

హైదరాబాద్: వచ్చే ఆర్థిక సంవత్సరానికి రాష్ట్ర బడ్జెట్ మొత్తం రూ.3 లక్షల కోట్లకు పైనే ఉంటుందని తెలుస్తోంది. ప్రస్తుత ఏడాది బడ్జెట్ రూ.2.90 లక్షల కోట్లు కాగా ఆదాయం అంచనాల కన్నా రూ.50 వేల కోట్ల వరకూ తగ్గుదల నమోదయ్యే సూచనలున్నాయి. బుధవారం ఉదయం 11 గంటలకు శాసనసభలో డిప్యూటీ సీఎం, ఆర్థికమంత్రి భట్టి విక్రమార్క, శాసనమండలిలో మంత్రి శ్రీధర్‌బాబు 202526

తరువాయి 2లో



## ఎస్సీ వర్గీకరణ చరిత్రాత్మకం

- రాహుల్ గాంధీ ఇచ్చిన మాటకు కట్టుబడి కాంగ్రెస్ ప్రక్రియను పూర్తి చేసింది
- బిల్లుకు అన్ని పార్టీలు మద్దతు తెలియజేయడం హర్షణీయం
- వర్గీకరణ ఉద్యమంలో మృతి చెందినవారి కుటుంబాలను ఆదుకుంటాం
- ఇందిరమ్మ ఇళ్లు, రాజీవ్ యువ వికాసం పథకాల్లో ప్రాధాన్యం
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

హైదరాబాద్ : ఎన్నో ఏళ్ల ఎస్సీ వర్గీకరణ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడం చరిత్రాత్మకమని ముఖ్యమంత్రి

తరువాయి 2లో

## ఎమ్మెల్యేలు.. ఎమ్మెల్సీలు.. ఎమ్మెల్సీలు.. ఓ క్లిక్!



- వేర్వేరుగా మండలి, శాసనసభ్యుల గ్రూప్ ఫొటోలు
- సీఎం, ఉప ముఖ్యమంత్రితో వ్యక్తిగతంగా ఫొటోలు దిగిన కొందరు సభ్యులు

అమరావతి: రెడీ.. స్మైల్.... అనగానే... ఎమ్మెల్యేలు మొదలు ముఖ్యమంత్రి, సభాపతి అందరూ నవ్వు ముఖాలతో అటెన్షన్‌లోకి వచ్చేశారు. ఫొటోగ్రాఫర్ తన కెమెరాతో క్లిక్‌మనగానే అంతా మళ్లీ మాటల్లోకి జారుకున్నారు. మొత్తానికి సీనియర్ల చమత్కారాలు, అందరి నవ్వుల మధ్య మంగళవారం అసెంబ్లీ ఆవరణలోని లాన్‌లో ఫొటో సెషన్ సందడిగా సాగింది. బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో శాసనసభ్యులంతా కలిసి గ్రూప్ ఫొటో దిగడం ఆనవాయితీ. కొన్నేళ్లుగా ఈ సంప్రదాయానికి బ్రేక్ పడింది. కూటమి ప్రభుత్వం మళ్లీ

తరువాయి 2లో



## మహా కుంభమేళాతో ఐక్యతాస్ఫూర్తి బలోపేతం

* లోక్‌సభలో ప్రధాని మోదీ

దిల్లీ: కోట్ల మంది ప్రజలు అత్యంత భక్తిభావంతో, అమితోత్సాహంతో మహా కుంభ మేళాలో పాల్గొని ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని విజయవంతం చేశారని ప్రధాని మోదీ తెలిపారు. నెలన్నర పాటు జరిగిన మహా క్రతువులో భక్తులు కష్టాలు, ఇబ్బందులను లెక్కచేయలేదని, వసతులున్నాయా లేవా అనేది చూసుకోలేదని పేర్కొన్నారు. దేశ ప్రజల ఐక్యతను, సాంస్కృతిక వైభవాన్ని,

తరువాయి 2లో

## అసెంబ్లీలో అరకు కాఫీ స్టాల్

- స్పీకర్, ఇతర ముఖ్యులకు కాఫీ అందించిన సీఎం చంద్రబాబు

అమరావతి: అరకు కాఫీని విస్తృత స్థాయిలో ప్రమోట్ చేయడంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఆ కాఫీని అందుబాటులోకి తెచ్చింది. గిరిజన సహకార సంస్థ (జీసీసీ) ఆధ్వర్యంలో అసెంబ్లీ లాబీల్లో మూడు స్టాళ్లను ఏర్పాటు చేయించింది. ప్రధాన ద్వారం వద్ద ఏర్పాటు చేసిన స్టాల్‌ను మంగళవారం ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ల సమక్షంలో

తరువాయి 2లో





## 'సాక్షి' పత్రిక వారే నాతో మాట్లాడించారు

- ప్రెస్‌మీట్లూ వారే ఏర్పాటు చేసేవారు
- నిర్ధారించుకోకుండానే వీడియోలు, ఫొటోలు ప్రదర్శించా
- సీఐడీ విచారణలో పోసాని వెల్లడి

2లో



## నేడు గేట్ ఫలితాలు

హైదరాబాద్: గ్రాడ్యుయేట్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ఇన్ ఇంజినీరింగ్ (గేట్) ఫలితాలు బుధవారం సాయంత్రం వెల్లడి కానున్నాయి. ఈసారి పరీక్ష నిర్వహణ బాధ్యతలు తీసుకున్న ఐఐటీ రూర్కీ అభ్యర్థుల స్కోర్ విడుదల చేయనుంది. ఎంటెక్‌లో, కొన్ని విద్యాసంస్థల్లో నేరుగా పీహెచ్‌డీలో ప్రవేశానికి... కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు (పీఎస్‌యూ)లో కొలువులకు అర్హత పొందేందుకు ఈ పరీక్షలను ఐఐఎస్సీ బెంగళూరు, పాత ఐఐటీలు కలిసి నిర్వహిస్తున్నాయి. మొత్తం 30 సబ్జెక్టులకు గేట్ జరుపుతున్నారు. గత నెల 1, 2, 15, 16 తేదీల్లో

తరువాయి 2లో

## తెలంగాణలో పెట్టుబడులకు రష్యా ప్రతినిధుల ఆసక్తి

* పరిశ్రమల స్థాపనకు అనుకూలతలను వివరించిన మంత్రి శ్రీధర్‌బాబు

హైదరాబాద్: తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తిగా ఉన్నట్లు రష్యా దేశ అధికార ప్రతినిధులు తెలిపారు. అసెంబ్లీ సమావేశ మందిరంలో మంగళవారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుతో రష్యా దేశ ప్రభుత్వ ప్రతినిధులు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణలో పరిశ్రమల స్థాపనకు ఉన్న అనుకూలతలను మంత్రి వారికి వివరించారు. "పారిశ్రామికాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది. పారిశ్రామికవేత్తలకు అవసరమైన ప్రోత్సాహకాలను

తరువాయి 2లో



# సునీత వచ్చేసింది

(మొదటిపేజీ తరువాయి)

సునీత, విల్మోర్.. చివరకు ఏకంగా 286 రోజులు అక్కడే గడపాల్సి వచ్చిన సంగతి గమనార్హం.

*** సహచరులకు వీడ్కోలు పలికి..**

పుడమికి తిరిగి బయలుదేరే ముందు ఐఎస్ఎస్‌లోని వ్యోమగాములకు సునీత, విల్మోర్, నిక్ హేగ్, గోర్బునోవ్ వీడ్కోలు పలికారు. అంతా కలిసి ఫొటోలు తీసుకుంటూ సందడి చేశారు. అనంతరం సునీత బృందం తమ వస్తువులను ప్యాక్ చేసుకుని.. అంతరిక్ష కేంద్రానికి అనుసంధానమై ఉన్న క్రూ డ్రాగన్ వ్యోమనౌకలో కూర్చున్నారు.

* భారత కాలమానం ప్రకారం మంగళవారం ఉదయం 8.15 గంటలకు క్రూ డ్రాగన్ వ్యోమనౌక తలుపు (హ్యాచ్) మూసివేత ప్రక్రియ జరిగింది.

* ఉదయం 10.15 గంటలకు క్రూ డ్రాగన్.. ఐఎస్ఎస్‌తో విడిపోవడం (అన్‌డాకింగ్) మొదలైంది. 10.35 గంటలకు పూర్తిగా విడిపోయింది. భూమి దిశగా 17 గంటల ప్రయాణాన్ని మొదలుపెట్టింది. ఇందుకోసం పలుమార్లు రాకెట్ ప్రజ్వలన విన్యాసాలు చేపట్టింది.

* వెంటనే భూమిపై ల్యాండింగ్ ప్రదేశం దిశగా కోసం క్రూ డ్రాగన్ ముందుభాగంలోని నాలుగు డ్రాకో ఇంజిన్ల ప్రజ్వలన మొదలైంది. ఏడున్నర నిమిషాలపాటు ఈ ప్రక్రియ కొనసాగింది. తర్వాత భూ వాతావరణంలోకి ప్రవేశం (రీ ఎంట్రీ) కోసం కోన్ భాగాన్ని వ్యోమనౌక మూసివేసింది. రీ ఎంట్రీ సమయంలో తలెత్తే తీవ్రస్థాయి వేడి నుంచి వ్యోమగాములను సురక్షితంగా ఉంచే వ్యవస్థను ఆన్ అయింది.

రీ ఎంట్రీ సమయంలో భూ వాతావరణంలోకి వ్యోమనౌక చాలా వేగంగా ప్రవేశించింది. ఆ రాపిడి కారణంగా ఏకంగా 1650 డిగ్రీల సెంటిగ్రేడ్‌ల వేడి ఉత్పన్నమై.. వ్యోమనౌక చుట్టూ ప్లాస్మా పేరుకుపోయింది. దాంతో కొంతసేపు వ్యోమనౌకతో కమ్యూనికేషన్ తెగిపోయి (రేడియో సైలెన్స్) ఉత్కంఠ ఏర్పడింది. వ్యోమనౌక చుట్టూ ఉష్ణకవచం సమర్థంగా పనిచేసి.. ఆ వేడిని తట్టుకుంది. రీ ఎంట్రీ తర్వాత రేడియో సైలెన్స్‌ను ఛేదిస్తూ కమాండర్ నిక్ హేగ్ మాట్లాడటంతో... కమాండ్ సెంటర్‌లో అందరిలో ఆనందం వెల్లివిరిసింది.

సాగర జలాలకు 18 వేల అడుగుల ఎత్తులో ఉండగా వ్యోమనౌకలోని రెండు డ్రోగ్‌చూట్లు విచ్చుకున్నాయి. ఆ సమయంలో వ్యోమనౌక వేగం గంటకు 560 కిలోమీటర్లు. డ్రోగ్‌చూట్లు సమర్థంగా పనిచేయడంతో క్రూడ్రాగన్ వేగం గణనీయంగా తగ్గిపోయింది. వ్యోమనౌక వేగం గంటకు 190 కిలోమీటర్లకు చేరుకోగానే.. సాగర జలాల నుంచి 6,500 అడుగుల ఎత్తులో రెండు ప్రధాన పారాచూట్లు విచ్చుకున్నాయి. డ్రోగ్‌చూట్లు, పారాచూట్లు క్రూ డ్రాగన్ వేగానికి సమర్థంగా కళ్లెం వేయడంతో కమాండ్ సెంటర్‌లో చప్పట్లు మార్మోగాయి. ఆపై ఫ్లోరిడాలోని తలహాసీ తీరంలో సముద్ర జలాల్లో వ్యోమనౌక నెమ్మదిగా దిగింది. నిమిషాల వ్యవధిలోనే స్పీడ్‌బోట్లలో అక్కడికి రికవరీ సిబ్బంది దూసుకొచ్చారు. పరిస్థితులన్నీ సాధారణ స్థితిలోనే ఉన్నాయని నిర్ధారించుకున్నాక.. వ్యోమనౌకను మేగన్ నౌకపైకి చేర్చారు.

ఆపై లోపల ఉన్న నలుగురు వ్యోమగాములను స్పేస్ఎక్స్ సిబ్బంది జాగ్రత్తగా ఒక్కొక్కరినీ బయటకు తీసుకొచ్చారు. తొలుత కమాండర్ నిక్ హేగ్, ఆ తర్వాత వరుసగా అలెగ్జాండర్, సునీతా విలియమ్స్, విల్మోర్ వ్యోమనౌక నుంచి బయటకు వచ్చారు.

క్రూ డ్రాగన్ నుంచి బయటకు రాగానే సునీత.. ఆనందంతో చేతులు ఊపుతూ అభివాదం చేశారు.

*** లీకేజీ తెచ్చిన ఇబ్బంది..**

2024 జూన్ 5న ప్రయోగించిన బోయింగ్ వ్యోమనౌక 'స్టార్‌లైనర్'లో సునీత, విల్మోర్‌లు ఐఎస్ఎస్‌కు చేరుకున్నారు. ఆ ప్రయాణంలోనే ఈ స్పేస్ క్యాప్సూల్‌లో అనేక ఇబ్బందులు ఉత్పన్నమయ్యాయి. హీలియం లీకేజీ సమస్య వేధించింది. అయితే సాఫీగానే అది ఐఎస్ఎస్‌కు చేరుకుంది. ముందుకు నిర్దేశించిన ప్రణాళిక ప్రకారం 8 రోజుల తర్వాత ఈ వ్యోమగాములిద్దరూ అదే క్యాప్సూల్‌లో పుడమిని చేరుకోవాల్సింది. అయితే, స్టార్‌లైనర్‌లో సాంకేతిక సమస్యల కారణంగా తలెత్తడంతో అందులో వ్యోమగాములను పంపడం ప్రమాదకరం కావొచ్చని నాసా భావించింది. దీంతో మానవరహితంగానే ఆ వ్యోమనౌకను భూమికి రప్పించింది. నాటినుంచి సునీత, విల్మోర్‌లు ఐఎస్ఎస్‌లోనే చిక్కుకుపోయారు. ఇంతకాలం వారు అక్కడే ఉండాల్సి రావడంతో వారి ఆరోగ్యం, భద్రతపై ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలు వ్యక్తమయ్యాయి. సునీతా విలియమ్స్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భారత్‌కు ఆహ్వానించారు. ఈ మేరకు ఆమెకు రాసిన లేఖను దిల్లీలో తనను కలిసిన నాసా మాజీ వ్యోమగామి మైక్ మాసిమినోకు అందించారు.

అంతరిక్ష కేంద్రంలో చిక్కుకు పోయిన సునీతా విలియమ్స్ ఎట్టకేలకు 9 నెలల తర్వాత భూమికి తిరిగి రావడంతో గుజరాత్‌లోని మెహ్‌సాణా జిల్లాలో గల ఝులాసన్‌లో ఉంటున్న ఆమె పూర్వీకులు సంబరాలు చేసుకున్నారు. సునీత తండ్రి దీపక్ పాండ్యా 1957లో ఝులాసన్ నుంచి అమెరికాకు వలస వెళ్లారు.

# ఎస్సీ వర్గీకరణ చరిత్రాత్మకం

(మొదటిపేజీ తరువాయి)

రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలు వర్గీకరణ బిల్లుకు సంపూర్ణ మద్దతు తెలియజేయడం హర్షణీయమన్నారు. దళితులకు అండగా ఉంటూ వారి అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని ఆయన పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లుపై మంగళవారం శాసనసభలో జరిగిన చర్చలో సీఎం ప్రసంగించారు. "తెలంగాణ ఏర్పాటు ప్రక్రియ ఎంత సంక్లిష్టంగా ఉన్నా కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియా గాంధీ పరిష్కారం చూపారు. వర్గీకరణ అంశమూ అంతే సంక్లిష్టమైనది. 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం జరిగింది. ఇందులో ఎంతోమంది అసువులు బాశారు. వారందరికీ నివాళులు అర్పిస్తున్నాను. 2007లో అప్పటి ప్రభుత్వం సభలో వర్గీకరణ బిల్లుకు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. అదే ఏడాది ఉషా మెహ్రా కమిషన్ ఏర్పాటు చేసి వర్గీకరణకు ప్రయత్నం చేసింది. మొదటి నుంచి దళితులకు కాంగ్రెస్ ప్రాధాన్యం ఇస్తోంది. అంబేడ్కర్‌కు కేంద్ర మొదటి మంత్రివర్గంలో న్యాయశాఖ మంత్రిగా కాంగ్రెస్ అవకాశం కల్పించింది. బాబూ జగ్జీవన్‌రామ్‌ను రక్షణశాఖ మంత్రిని చేసింది. దామోదరం సంజీవయ్యను ముఖ్యమంత్రి చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదే. ఎన్నో ఒడుదొడుకులు ఎదురైనా లోక్‌సభలో తెలంగాణ బిల్లును ఆమోదించిన సభాపతి మీరా కుమార్ దళిత బిడ్డే. దళితుడైన మల్లికార్జున ఖర్గేను ఏఐసీసీ అధ్యక్షుడిగా పార్టీ నియమించింది. రాష్ట్రంలో అధికారమిస్తే ఎస్సీ వర్గీకరణ చేస్తామని 2018 ఎన్నికల్లోనే రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు. గత ఎన్నికల్లోనూ ఖర్గే హామీ ఇచ్చారు. ఇచ్చిన మాటకు కాంగ్రెస్ కట్టుబడి వర్గీకరణను పూర్తి చేసింది. సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన గంటలోపే నూటికి నూరుపాళ్లు అమలు చేస్తామని నాడు సభలో ప్రభుత్వం ప్రకటించింది. జనాభా, అక్షరాస్యత శాతం, వృత్తులు, ఉద్యోగాలను పరిగణనలోకి తీసుకుని వర్గీకరణ చేయాలని సుప్రీంకోర్టు సూచించింది. కోర్టు తీర్పు నేపథ్యంలో ప్రభుత్వం ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేసింది. సభ్యులుగా దామోదర్ రాజనర్సింహ, మల్లు రవి, సీతక్క, శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్‌లను నియమించాం. ఈ కమిటీ ఇచ్చిన సూచనలతో జస్టిస్ షమీమ్ అక్తర్ నేతృత్వంలో ఏకసభ్య కమిషన్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. 2025 ఫిబ్రవరి 3న మంత్రివర్గ ఉప సంఘానికి షమీమ్ అక్తర్ నివేదిక ఇచ్చారు. ఆ మరుసటి రోజే కమిషన్ సిఫార్సులను ప్రభుత్వం ఆమోదించింది. ఎస్సీలకు ఉన్న 15 శాతం రిజర్వేషన్లను కమిషన్.. 59 ఉప కులాలను మూడు గ్రూపులుగా విభజించి కేటాయింపులు చేసింది. సామాజికంగా, విద్యపరంగా, ఆర్థికంగా పూర్తిగా వెనుకబడిన వారిలో 15 ఉప కులాలు ఉన్నాయని గుర్తించి గ్రూప్1 కింద ఒక శాతం, మధ్యస్థంగా లబ్ధి పొందిన 18 ఉప కులాలకు గ్రూప్2 కింద 9 శాతం, గణనీయంగా లబ్ధిపొందిన 26 ఉపకులాలను గ్రూప్3 కింద 5 శాతం రిజర్వేషన్లను కమిషన్ కేటాయించింది. ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో మంద కృష్ణ మాదిగతోపాటు ఎంతోమంది పాల్గొన్నారు. కొందరు మరణించారు. తెలంగాణ ఉద్యమంలో, మాదిగ ఉప కులాల ఉద్యమంలో ప్రమాదవశాత్తు చనిపోయినవారి కుటుంబాలను ఆదుకునే బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో, రాజీవ్ యువ వికాసం కింద ఆయా కుటుంబాలకు ప్రాధాన్యం ఇస్తాం.

# రూ.3 లక్షల కోట్లకు పైనే పద్దు!

(మొదటిపేజీ తరువాయి)

ఆర్థిక సంవత్సరానికి పద్దును ప్రవేశపెట్టనున్నారు. సభలో ప్రవేశపెట్టడానికి ముందు మంత్రివర్గం సమావేశమై బడ్జెట్ ప్రతిపాదనలకు ఆమోదం తెలప నుంది. పన్నేతర ఆదాయం, కేంద్రం నుంచి గ్రాంట్లు ఆశించిన స్థాయిలో రాకపోవడంతో ఈ ఏడాది ఆదాయం లక్ష్యాల మేరకు రాలేదు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తరవాత లోక్‌సభ ఎన్నికల కారణంగా 2024 ఫిబ్రవరిలో తొలుత ఓటాన్ఎకౌంట్ బడ్జెట్‌ను ఏప్రిల్, మే, జూన్ నెలల కోసం శాసనసభలో ప్రవేశపెట్టింది. మిగిలిన 9 నెలల కోసం 2024 జులై 25న పూర్తి పద్దును ప్రవేశపెట్టింది. మొత్తం ఆర్థిక సంవత్సరానికి పూర్తిస్థాయి బడ్జెట్‌ను తొలిసారి ఇప్పుడు ప్రవేశపెట్టబోతోంది. రాష్ట్ర ఆదాయంపై పూర్తి వాస్తవాలు తెలిశాయని, వాస్తవిక అంచనాలతో బడ్జెట్‌ను ప్రవేశపెడతామని ప్రభుత్వం చెపుతోంది.

*** రూ.26 వేల కోట్లు అడిగిన సాగునీటి పారుదల శాఖ**

ఎన్నికల సమయంలో ఇచ్చిన గ్యారంటీ హామీలకు అధికంగా నిధులు కేటాయిస్తారని సమాచారం. కొత్తగా ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న మూసీ రివర్‌ఫ్రంట్, ఫ్యూచర్ సిటీ, మెట్రో రైలు విస్తరణ, ప్రాంతీయ వలయ రహదారి, దీనికి అనుసంధానంగా రేడియల్ రోడ్ల నిర్మాణం వంటివాటికి కూడా బడ్జెట్‌లో ప్రాధాన్యం ఉంటుందని తెలుస్తోంది. ప్రధానంగా నీటిపారుదల, వ్యవసాయం, విద్య, రోడ్లుభవనాలు, గృహనిర్మాణం, ఇంధన శాఖలకు అత్యధికంగా నిధులు దక్కనున్నాయి. సాగునీటి పారుదల శాఖ రూ.26 వేల కోట్లు అడిగింది. విద్యాశాఖ రూ.30 వేల కోట్లు అడిగినట్లు సమాచారం. కొత్తగా నిర్మించే యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ పాఠశాలలకే రూ.11 వేల కోట్లు అవసరమని అంచనా. వ్యవసాయానికి ఉచిత కరెంటు పథకానికి, కరెంటు ఛార్జీలు పెంచకుండా రాయితీ భరించేందుకు కలిపి రూ.21 వేల కోట్లు కావాలని రాష్ట్ర ఇంధనశాఖ ప్రభుత్వానికి ప్రతిపాదనలు ఇవ్వగా దాదాపు రూ.18 వేల కోట్లు కేటాయించే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. ఇంధనశాఖకు బడ్జెట్‌లో భారీగా నిధులు కేటాయించకుంటే వచ్చే నెల ఒకటి నుంచి కరెంటు ఛార్జీలు పెంచడానికి రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి ఆదేశాలు ఇచ్చే అవకాశాలున్నందున అడిగిన సొమ్ములో అత్యధికశాతం ఇచ్చే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోంది.

'గ్యారంటీ'గా నిధులు: గ్యారంటీ హామీల అమలు కింద ... వచ్చే ఏడాది రైతుభరోసాకు రూ.15 వేల కోట్లు, 9.69 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి రూ.37,274 కోట్లు కావాలని అధికారులు ప్రతిపాదించారు. రాజీవ్ యువ వికాసం పథకానికి రూ.6 వేల కోట్లు, కొత్తగా ప్రారంభించే నగరాభివృద్ధి పథకానికి రూ.4 వేల కోట్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాలకు రూ.4 వేల కోట్లు, పేదల ఇళ్లకు నెలకు 200 యూనిట్ల వరకూ ఉచిత కరెంటుకు రూ.2 వేల కోట్లు అవసరమని సంబంధిత శాఖల నుంచి ప్రతిపాదనలు అందాయి. ఇవన్నీ గ్యారంటీ హామీల పద్దు కింద వస్తున్నందున భారీగా నిధులు కేటాయించే అవకాశాలున్నాయని అధికార వర్గాలు భావిస్తున్నాయి. ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళికలు, ఆయా వర్గాల సంక్షేమ పథకాలకు ఈ ఏడాది రూ.63 వేల కోట్లు కేటాయించినందున వచ్చే ఏడాది అంతకంటే పెంచే అవకాశాలున్నాయి.

**ఆరోగ్యానికీ దండిగా....**

202425 సంవత్సరం పద్దులో వైద్య ఆరోగ్య శాఖకు ప్రభుత్వం రూ.11,800 కోట్లు కేటాయించింది. ఈ సారి కనీసం రూ.18 వేల కోట్ల వరకు మంజూరు చేయాలని అధికారులు ప్రభుత్వాన్ని కోరినట్లు తెలిసింది.రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకంపై ఇచ్చిన గ్యారంటీ హామీ అమలులో భాగంగా ప్రభుత్వం మరిన్ని నిధులు కేటాయించే యోచనలో ఉంది. ఈ పథకానికి ఇప్పుడు ప్రతినెలా రూ.50 కోట్లు అందుతున్నాయి. వీటిని రూ.వంద కోట్లకు పెంచాలని వైద్యశాఖ కోరినట్లు తెలిసింది.

## గేట్ ఫలితాలు నేడు

(మొదటిపేజీ తరువాయి)

పరీక్షలు జరిగాయి. దేశవ్యాప్తంగా మొత్తం 8.37 లక్షల మంది దరఖాస్తు చేశారు. సుమారు 80 శాతం మంది పరీక్షకు హాజరై ఉంటారని అంచనా. గత ఏడాది 8.26 లక్షల మంది దరఖాస్తు చేసి.. 6.53 లక్షల మంది పరీక్ష రాశారు. వారిలో 1.29 లక్షల మంది అర్హత సాధించారు.

# ఐదేళ్లుగా రైలు ఛార్జీలు పెంచలేదు

**లోక్‌సభలో కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడి**

దిల్లీ: పొరుగునున్న పాకిస్థాన్, శ్రీలంక, బంగ్లాదేశ్‌ల కంటే మన దేశంలోరైలు ఛార్జీలు చాలా తక్కువగా ఉన్నాయని కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. మన దేశంలో 2020 నుంచి రైలు టికెట్ ధరలు పెంచలేదనీ వెల్లడించారు. రైల్వే పద్దులపై లోక్‌సభలో జరిగిన చర్చకు మంత్రి మంగళవారం సమాధానమిస్తూ ఈ విషయాలు వెల్లడించారు. 350 కి.మీ. ప్రయాణానికి... మన దేశంలో రైలు టికెట్ ధర రూ.121 కాగా, పాకిస్థాన్‌లో రూ.436, బంగ్లాదేశ్‌లో 323, శ్రీలంకలో రూ.413గా ఉందని తెలిపారు. ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ రైల్వే మంత్రిగా ఉన్న సమయంలో జరిగిన రైలు ప్రమాదాలతో పోల్చితే ఇప్పుడు 90శాతం మేర తగ్గాయన్నారు. మమతా బెనర్జీ రైల్వే మంత్రిగా ఉన్న సమయంలో ఏడాదిలో 165 రైలు ప్రమాదాలు జరిగాయని తెలిపారు. రైళ్లు పట్టాలు తప్పిన ఘటనలు 230 చోటుచేసుకున్నాయని వెల్లడించారు. మల్లికార్జున ఖర్గే హయాంలో ఒక్క ఏడాదిలోనే 381 ప్రమాద ఘటనలు నమోదయ్యాయని అశ్వినీ వైష్ణవ్ సభకు వివరించారు. ప్రస్తుతం పదివేల రైలు ఇంజిన్లకు కవచ్‌ను (రైళ్లు ఢీకొనడాన్ని నిరోధించే పరికరం) అమర్చినట్లు మంత్రి తెలిపారు. ఇటీవల న్యూదిల్లీ రైల్వే స్టేషన్‌లో చోటుచేసుకున్న తొక్కిసలాట వంటి ఘటనల నిరోధానికి గట్టి చర్యలు తీసుకుంటున్న వివరించారు.

# ఎమ్మెల్యేలు.. ఎమ్మెల్సీలు.. ఓ క్లిక్!

(మొదటిపేజీ తరువాయి)

బృంద చిత్రానికి చొరవ తీసుకుంది. లాన్‌లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదిక వద్ద ఎమ్మెల్యేలు ఉత్సాహంగా ఫొటోలు దిగారు. సభాపతి అయ్యన్నపాత్రుడు, ఉప సభాపతి రఘురామకృష్ణరాజు, సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రులతోపాటు కొందరు సీనియర్ శాసనసభ్యులు ముందువరుసలో కూర్చోగా... వెనుక మూడు వరుసల్లో సీనియారిటీల వారీగా ఎమ్మెల్యేలు నిల్చున్నారు. మొత్తమ్మీద 154 మంది బృందంగా ఫొటో దిగారు. ఆ తర్వాత కొందరు సభ్యులు సీఎం, ఉప ముఖ్యమంత్రులతో ప్రత్యేకంగా ఫొటోలు దిగేందుకు ఆసక్తి చూపారు.

*** వేచి చూసిన సీఎం, డిప్యూటీ సీఎం**

ఎమ్మెల్యేల ఫొటో సెషన్ ముగిశాక... అదే వేదికపై శాసనమండలి సభ్యులూ గ్రూప్ ఫొటో దిగారు. ఈ సమయంలో శాసనమండలి ఛైర్మన్ రాక కోసం సీఎం, డిప్యూటీ సీఎం స్పీకర్ పోర్టికోకు చేరుకొని కొద్దిసేపు వేచి చూశారు. 5 నిమిషాలైనా ఛైర్మన్ రాకపోయే సరికి మంత్రి లోకేశ్ మార్షల్‌ను పిలిచి ఛైర్మన్‌కు సమాచారం పంపాలని సూచించారు. కాసేపటికి ఛైర్మన్ రావడంతో ఆయనతోపాటు సీఎం, ఉప ముఖ్యమంత్రి కలిసి ఫొటో దిగే చోటుకు చేరుకున్నారు. అధికారుల సమాచార లోపం వల్ల ఈ సమస్య ఉత్పన్నమైంది. ఎమ్మెల్యేల ఫొటో పూర్తయ్యాక, అసెంబ్లీ లాబీల్లో ఏర్పాటు చేసిన అరకు కాఫీ స్టాల్ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్లారు. స్టాల్ ప్రారంభం తర్వాత సీఎం, ఉప ముఖ్యమంత్రి శాసనసభలోకి వెళ్లి, స్పీకర్ లాబీల మీదుగా ఫొటో వేదిక వద్దకు వచ్చేలా నిర్ణయించారు. అయితే.. కాఫీ స్టాల్ ప్రారంభ కార్యక్రమం నుంచి వారిద్దరూ శాసనసభలోకి వెళ్లకుండానే, పవన్ కల్యాణ్ కార్యాలయం వైపు లాబీల నుంచి ఫొటో వేదిక వద్దకు వచ్చారు. ఆ సమాచారం మండలి ఛైర్మన్‌కు లేకపోవడంతో ఆయన సమయానికి అక్కడికి చేరుకోలేకపోయారని తెలిసింది.

ముందు వరుసలో ఛైర్మన్, ఆయనకు ఒకవైపు సీఎం, మరోవైపు డిప్యూటీ ఛైర్‌పర్సన్ తర్వాత మండలిలో ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణకు సీట్లు కేటాయించారు. అయితే సీఎం పక్కన వరుసగా మంత్రుల పేర్లతో కుర్చీలు సిద్ధం చేశారు. వాటిలో ఉప ముఖ్యమంత్రి పేరు లేకపోవడాన్ని గమనించిన మంత్రి లోకేశ్ అప్పటికప్పుడు అధికారులను పిలిచి ప్రత్యేకంగా కుర్చీ వేయించారు. సీఎం సీటు పక్కనే ఒక కుర్చీని పెట్టించి దానికి ఉప ముఖ్యమంత్రి స్టిక్కర్‌ను వేయించారు.

*** పవన్ కల్యాణ్‌తో వైకాపా ఎమ్మెల్సీలు..!**

గ్రూప్ ఫొటో అయ్యాక పలువురు వైకాపా ఎమ్మెల్సీలు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో మాట్లాడారు. కొందరు ఆయనతో ఫొటోలూ దిగారు. ఎమ్మెల్సీ సూర్యనారాయణ రాజు (డాక్టర్ సురేశ్) పవన్‌తో మాట్లాడారు. గతంలో తను చిరంజీవితో సినిమా తీసిన రోజులు, అప్పట్లో చెన్నైలో పవన్‌కల్యాణ్ వారితో తిరిగిన సందర్భాలు గుర్తుచేశారు. మండలి డిప్యూటీ ఛైర్‌పర్సన్ జాకియా ఖానమ్, వైకాపా ఎమ్మెల్సీలు బల్లి కల్యాణ చక్రవర్తి, శివరామి రెడ్డి తదితరులు పవన్‌తో వ్యక్తిగతంగా మాట్లాడారు.

## అసెంబ్లీలో అరకు కాఫీ స్టాల్

(మొదటిపేజీ తరువాయి)

స్పీకర్ అయ్యన్నపాత్రుడు, ఉప శాసనసభాపతి రఘురామకృష్ణరాజు ప్రారంభించారు. అందులో చేసిన కాఫీని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి ముఖ్యమంత్రికి అందజేయగా.. ఆయన స్పీకర్, డిప్యూటీ స్పీకర్, ఉప ముఖ్యమంత్రుల చేతికందించారు. సేంద్రియ కాఫీ పొడి అయినందున ప్రత్యేక రుచి వచ్చిందని నేతలు అభిప్రాయపడ్డారు. అరకు కాఫీకి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు వచ్చిందని సీఎం అభిప్రాయపడ్డారు. ఇలాంటి ఉత్పత్తులను ఇంకా ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సంధ్యారాణి జీసీసీ ఉత్పత్తులను ముఖ్యమంత్రికి బహూకరించారు. ఏపీ గిరిజన సహకార సంస్థ ఛైర్మన్ కిడారి శ్రావణ్‌కుమార్, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు కార్యక్రమంలో పాల్గొన్నారు. శాసనమండలి లాబీల్లో ఏర్పాటు చేసిన కాఫీ స్టాల్‌ను మండలి ఛైర్మన్ కొయ్యే మోషేను రాజు ప్రారంభించారు.

## తెలంగాణలో పెట్టుబడులకు రష్యా ప్రతినిధుల ఆసక్తి

(మొదటిపేజీ తరువాయి)

అందిస్తున్నాం. 'గ్లోబల్ క్యాపిటల్ ఆఫ్ ఏఐ'గా తెలంగాణను తీర్చిదిద్దేందుకు అత్యంత ప్రతిష్ఠాత్మకంగా 200 ఎకరాల్లో ఏఐ సిటీని ఏర్పాటు చేస్తున్నాం. ఈ ప్రాజెక్టులో రష్యా కంపెనీలు పెట్టుబడులు పెట్టేలా చొరవ చూపాలి. రష్యా ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు సిద్ధంగా ఉన్నాం. పౌర సేవలపై రష్యాలో అమలవుతున్న ఉత్తమ పద్ధతులపై అధ్యయనం చేస్తాం" అని మంత్రి శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. రష్యా ప్రభుత్వ ప్రతినిధులు లిద్‌మిలా ఒగారోదోవా, దిమిత్రీ స్తారోస్తిన్, రామిల్ ఖిస్మాతుల్లిన్, వెరా ప్రోంకినా, టీజీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్‌రెడ్డి, టీజీఐఐసీ సీఈవో మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

## మహా కుంభమేళాతో ఐక్యతాస్ఫూర్తి బలోపేతం

(మొదటిపేజీ తరువాయి)

భిన్నత్వంలో ఏకత్వం గొప్పదనాన్నీ యావత్ ప్రపంచానికీ కుంభమేళా చాటిందన్నారు. బడ్జెట్ సమావేశాల్లో భాగంగా మంగళవారం లోక్‌సభలో ప్రధాని మోదీ ప్రకటన చేశారు. మహా కుంభమేళా భారత ఐక్యతాస్ఫూర్తిని బలోపేతం చేసిందని వివరించారు. 1857 నాటి సిపాయిల తిరుగుబాటు, మహాత్మాగాంధీ నేతృత్వంలో సాగిన దండియాత్ర తదితర చారిత్రక ఘట్టాలతో మహాకుంభ మేళాను పోల్చారు. భారీ కార్యక్రమాల నిర్వహణలో దేశ శక్తి సామర్థ్యాలను సందేహించే వారికి ఈ మహా సమ్మేళనం గట్టి సమాధానం ఇచ్చిందని తెలిపారు. ప్రధాన మంత్రి ప్రసంగంపై ప్రశ్నలు వేయడానికి అనుమతి లభించకపోవడంతో విపక్షాలు తీవ్ర నిరసన వ్యక్తం చేశాయి. దాంతో సభ వాయిదా పడింది. పార్లమెంటు వెలుపల రాహుల్ గాంధీ మాట్లాడుతూ... మహాకుంభ మేళా సందర్భంగా ప్రయాగ్‌రాజ్‌లో జరిగిన తొక్కిసలాటలో మృతి చెందిన వారికి ప్రధాని మోదీ నివాళులు అర్పించాల్సిందని అన్నారు. యువతకు ఉపాధి కల్పించాల్సిన అవసరం ఉందని లోక్‌సభలో తాను చెప్పదలచుకున్నట్లు వెల్లడించారు. ప్రతిపక్ష నేతకు మాట్లాడే అవకాశం ఇవ్వకపోవడంపై రాహుల్ తీవ్ర అభ్యంతరం తెలిపారు.

## 'సాక్షి' పత్రిక వారే నాతో మాట్లాడించారు

అమరావతి: 'సాక్షి' పత్రికవారే ప్రెస్‌మీట్లు ఏర్పాటు చేసేవారని, అందులో ఏం మాట్లాడాలో సబ్జెక్టు వారే చెప్పేవారని సినీ నటుడు, వైకాపా నాయకుడు పోసాని కృష్ణమురళి మంగళవారం సీఐడీ పోలీసుల విచారణలో చెప్పారు. అవి నిజాలో కాదో తాను నిర్ధారించుకోలేదని చెప్పినట్టు తెలిసింది. చంద్రబాబు, పవన్‌కల్యాణ్, లోకేశ్ తదితరులపై సామాజిక మాధ్యమాల్లో అనుచిత వ్యాఖ్యలు చేయడంతోపాటు మార్ఫింగ్ ఫొటోలు, వీడియోలు ప్రదర్శించిన పోసానిపై చర్యలు తీసుకోవాలంటూ తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి బండారు వంశీకృష్ణ గతేడాది అక్టోబరు 9న సీఐడీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ కేసులో కోర్టు ఆదేశాల మేరకు సీఐడీ పోలీసులు ఆయన్ను గుంటూరు ప్రాంతీయ కార్యాలయంలో మంగళవారం ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం వరకు విచారించారు. డీఎస్పీ లక్ష్మయ్య తదితరులు 32 ప్రశ్నలు అడగ్గా కొన్నింటికి స్పష్టమైన సమాధానాలిచ్చిన పోసాని.. మరికొన్ని ప్రశ్నలకు తెలియదని, గుర్తు లేదని మొక్కుబడిగా స్పందించారని సమాచారం. పోసానితో ఫొటోలు దిగడానికి సీఐడీ పోలీసులు ఆసక్తి చూపించడం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. విశ్వసనీయ సమాచారం ప్రకారం పోలీసుల ప్రశ్నలు, పోసాని సమాధానాలు.

# పీఎం శ్రీని రద్దు చేసి ఆ నిధులను ఐసిడిఎస్ కు కేటాయించాలి




ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు 48 గంటల నిరసన దీక్ష,ఐ సి డి ఎస్ ను నిర్వీర్యం చేసే పిఎం శ్రీ ని మొబైల్ సెంటర్స్ ని జూన్లో ప్రవేశ పెట్టబోయే నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని వీటిని వ్యతిరేకిస్తూ అసెంబ్లీ సమావేశాల్లో తెలంగాణ ప్రభుత్వం కేంద్ర గవర్నమెంట్ కు లేక పంపించాలని ఐసిడిఎస్ కు సరిపడ నిధులు కేటాయించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎ జె రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని జరుగుతున్న నిరసన దీక్షకు సిపిఎం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు మద్దతు తెలియజేస్తూ మాట్లాడారు. అంగన్వాడీలు తమ న్యాయమైన డిమాండ్స్ పరిష్కారం చేయమని వేలాదిమంది అంగన్వాడీలు రాష్ట్రవ్యాప్తంగా నిరసన దీక్షలు చేస్తావుంటే తెలంగాణ ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గమని అన్నారు. ఇప్పటికైనా ఈ ప్రభుత్వం స్పందించి మీ న్యాయమైన సమస్యలు పరిష్కరించే అంతవరకు సిపిఎం పార్టీగా మద్దతు తెలియజేస్తూ మీరు చేసే పోరాటంలో కూడా ప్రత్యక్ష భాగస్వామ్యం అవుతామని అన్నారు అంగన్వాడి జిల్లా అధ్యక్షులు ఈసం వెంకటమ్మ అధ్యక్షతన జరిగిన సభలో సిఐటియు జిల్లా అధ్యక్షులు కార్యదర్శి ఎ జె రమేష్ మాట్లాడుతూ. కేంద్ర ప్రభుత్వం పేద ప్రజలకు పౌష్టికాహారం అందిస్తున్న డి సి డి ఎస్ సేవలను పేద ప్రజలకు దూరం చేయడానికి పిఎం శ్రీ అని మొబైల్ సెంటర్స్ అని జన్ లో ప్రవేశ పెట్టబోయే నూతన జాతీయ విద్యా విధానం ఈ పథకాల పేరుతో అంగన్వాడి కేంద్రాల్లో ఉన్న ప్రీస్కూల్ పిల్లలను తీసుకువెళ్లిన తర్వాత ఐ సి డి ఎస్ ను నిర్వీర్యం చేయడం కాదా అని ఈ ప్రభుత్వా న్ని ప్రశ్నించారు . ఇప్పటికే ఈ పథకాలను వ్యతిరేకిస్తూ కర్ణాటక ప్రభుత్వం తమిళనాడు ప్రభుత్వం ఇతర ప్రభుత్వాలు వ్యతిరేకిస్తూ కేంద్రానికి లేఖలు పంపాయని తెలంగాణ ప్రభుత్వం తక్షణమే కేంద్ర ప్రభుత్వానికి ఈ అసెంబ్లీ సమావేశాల్లో లేఖలు పంపించాలని లేనియెడల అంగన్వాడీలందరూ పెద్ద ఎత్తున పోరాటాలను అద్భుతం చేస్తామని అన్నారు. అంగన్వాడీలకు ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక హామీలు ఇచ్చారని ఇప్పటికీ అనేక పోరాటాలు ధర్నాలు చేసినప్పటికీ ఏ ఒక్క సమస్యను పరిష్కరించకపోవడం దుర్మార్గమని అన్నారు. ప్రభుత్వం అంగన్వాడీలకు దీక్షాధన 18 వేల రూపాయలు తక్షణమే ఇవ్వాలని ప్రమోషన్ పొందిన టీచర్స్ అందరికి పూర్తి జీతం చెల్లించాలని ఉన్న ఏరియా ను చెల్లించాలని మంత్రి సీతక్క ఇచ్చిన హామీ ప్రకారం రిటైర్మెంట్గా టీచర్స్ కు రెండు లక్షలు ఇవ్వాలని వస్తున్న జీవితంలో ప్రతినెల సగం పెన్షన్ ఇవ్వాలని ప్రతి నెల మొదటి వారంలో జీతాలు సుప్రీం కోర్టు బీర్ ప్రకారం కనీస వేతన 26,000 ఇవ్వాలని చెల్లించాలని పెండింగ్లో ఉన్న డి ఏ డి ఏ లు ఇవ్వాలని టీ హెచ్ ఆర్ ఇచ్చి మే నెల మొత్తం సెలవులు ఇవ్వాలని 24 డిఫెన్స్ ను పరిష్కారం చేయాలని ఇప్పటికే అనేకసార్లు మంత్రి సీతక్క ,ఎమ్మెల్యేలను, ఎంపీలను కలిసి విwనతి పాత్రలు ఇచ్చినాము అయినా సమస్యలు పరిష్కరించలేదు .ఈ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఆయన అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున పోరాటాలను ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా కలెక్టర్ ఆఫీస్ ధర్నా అనంతరం సమస్యలతో కూడిన వినత్ పత్రాన్ని ఐసిడిఎస్ డేట్ లో కి వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో సిఐటియు ఉపాధ్యక్షులు దొడ్డ రవికుమార్ సహాయ కార్యదర్శి లు కే సత్య శ్రీ, వీరన్న ,గద్దల శ్రీనివాస్, అంగన్వాడి జిల్లా నాయకులు , కళావతి రాధాకుమారి, విజయశీల, కృష్ణవేణి, రాజ్యలక్ష్మి, రాధ, అచ్చమ్మ ,భవాని ,సూరమ్మ, శకుంత, సారమ్మ తదితరులు పాల్గొన్నారు.

*** భారీ ధర్నాతో దిగివచ్చిన డి డబ్ల్యు ఓ**

డి డబ్ల్యు ఓ ధర్నా వద్దకు రావాలని,సమస్యలపై వినతి పత్రం తీసుకుని స్పష్టమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కలక్టరేట్ ప్రధాన ద్వారం ముట్టడి చేశారు. దీనితో కలక్టరేట్ ద్వారం వద్దకు వచ్చి సిఐటియు ,అంగన్వాడీ యూనియన్ నాయకత్వం తో చర్చలు చేశారు.సమస్యలపై వినతి పత్రం తీసుకున్న డి డబ్ల్యు ఓ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న ఇంటి అద్దెలు,వేతనాలు వెంటనే మంజూరు చేస్తానని,ప్రభుత్వం ఒంటిపూట స్కూల్స్ పెట్టాలని ఇచ్చిన సర్క్యులర్ అమలు చేస్తామని,ఇతర సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తామని హామీ ఇచ్చారు.

## బండారి లక్ష్మారెడ్డి కి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం వినతి పత్రం



ప్రజాస్ఫూర్తి, కాప్రా : తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ , ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల సురేందర్ రెడ్డి ఆదేశానుసారం రాష్ట్ర మీడియా విభాగం ప్రతినిధుల ఆధ్వర్యంలో మంగళవారం ఉప్పల్ నియోజకవర్గం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో పొందుపరిచిన తెలంగాణ ఉద్యమకారులకి 250 గజాల ఇంటి స్థలం, పెన్షన్ మంజూరు చేస్తామని హామీలు ఇవ్వటం జరిగింది. కాని నేటి వరకు ప్రారంభించ లేదు. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలలో ఉద్యమకారుల హామీల అంశాన్ని ప్రస్తావించి ప్రభుత్వం నుండి అమలు కై స్పష్టమైన ప్రకటన తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి ప్రకటించే విధంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేయగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్పందిస్తూ కచ్చితంగా ఉద్యమకారులకు అండగా నిలుస్తానని తెలియజేస్తూ ఇట్టి ఉద్యమకారుల అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానని హామీ ఇవ్వడం జరిగింది. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మీడియా అధికార ప్రతినిధి తాడూరి గగన్ కుమార్ మీడియా కోఆర్డినేటర్లు దొమ్మాటి కిరణ్ కుమార్, దాసారం శ్రీనివాస్ మీడియా విభాగం ప్రతినిధి కీర్తి శ్రీనివాస్ గ్రేటర్ హైదరాబాద్ కోఆర్డినేటర్ బొర్రా రామచందర్ పాల్గొన్నారు..

## ఓటర్ల జాబితా పై అఖిలపక్ష నాయకులతో సమావేశం



రాజాపేట, ప్రజా స్ఫూర్తి : రాజపేట మండలం అఖిలపక్ష నాయకులతో మంగళవారం ఇన్చార్జి తహసీల్దార్ వెంకటేశ్వర్లు రెడ్డి ఓటర్ల జాబితా నమోదు విషయంలో కార్యాలయంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఏప్రిల్ 30 వరకు 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలని, ఇతర ప్రాంతాలలో నివసిస్తున్న రాజపేట మండల వాసులు ఓటు బదిలీ విషయంలో నిబంధనల ప్రకారమే బదిలీ చేయాలని, గత ఎంపీ ఎమ్మెల్యే ఎన్నికల్లో మండలంలో ఓటు వేసిన వారే స్థానిక సంస్థల ఎన్నికల్లో అవకాశం ఇవ్వాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్, దాచేపల్లి శ్రీనివాసులు, శేఖర్ రెడ్డి, ఎర్రగోకుల జస్వంత్ తదితరులున్నారు.

## బిసిలకు 42శాతం రిజర్వేషన్ చారిత్రాత్మకం

*** కాంగ్రెస్ పార్టీతోనే బిసిలకు న్యాయం**

*** కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి**



ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: గతంలో ఎన్నడూ లేని విధంగా, ఏ ప్రధాన మంత్రి, ముఖ్యమంత్రి చేయని విధంగా బిసిలకు 42శాతం రిజర్వేషన్ అమలు చేసేందుకు ఒక సాహసోపేతమైన నిర్ణయం తీసుకొని చట్ట సభల్లో బిసి రిజర్వేషన్ బిల్లు ప్రవేశ పెట్టి చట్టబద్ధత చేయడం చారిత్రాత్మకమని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి, బిసి సెల్ అధ్యక్షుడు శీల ప్రశాంత్ అన్నారు. తెలంగాణ శాసన సభలో బిసిలకు 42శాతం రిజర్వేషన్ కల్పిస్తూ శాసన సభలో బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం పొందడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు, బిసి సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తూ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి ఆధ్వర్యంలో ముస్తాబాద్ మండల కేంద్రంలో వారి చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం 29శాతం శాతంగా బిసి రిజర్వేషన్‌ను అమలు చేసిందని, కానీ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం దేశంలోనే మొదటి సారిగా కుల గణన చేసి బిసిల లెక్క తేల్చి గత ప్రభుత్వం 37శాతం రిజర్వేషన్‌ను శాసన సభలో ఆమోదించి గవర్నర్‌కి పంపగా, దాన్ని నిలిపివేసి ఇప్పుడు 42శాతం చేయడం గొప్ప విషయమని అన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే బిసిలకు న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ బిల్లు ద్వారా బిసిలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో న్యాయం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ తలారి రాణి నర్సింలు, వైస్ చైర్మన్ వెలుముల రాంరెడ్డి, ఎంపిటిసి గుండెల్లి శ్రీనివాస్, జిల్లా నాయకులు మాజీ ఎంపిటిసిలు, మాజీ సర్పంచ్‌లు, వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు, బిసి, ఎస్సీ, ఎస్టీ సెల్ నాయకులు, మండల అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలున్నారు.

## భద్రాద్రి జిల్లాలో కమ్యూనిస్టు పార్టీకి ప్రజాదరణ భేష్

*** ప్రజలపక్షం వహించే పార్టీలనే జనం ఆదరిస్తారు**



ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో భారత కమ్యూనిస్టు పార్టీకే ప్రజాదరణ మెండుగా ఉందని, ప్రజలపక్షం వహించే పార్టీలనే ప్రజలు ఆదరిస్తారని సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి. రాజా అన్నారు. జగదల్పూరులో సమావేశం ముగించుకొని కొత్తగూడెం మీదుగా విజయవాడ వెళుతున్న క్రమంలో సిపిఐ భద్రాద్రి జిల్లా కార్యాలయం 'శేషగిరిభవన్' సందర్శించి జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషాతో సమావేశమయ్యారు, జిల్లా రాజకీయ పరిస్థితలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాజా మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ నిర్వహించే ప్రజా పోరాటాలకు రాష్ట్రంలోనే భద్రాద్రి జిల్లా ఆదర్శంగా నిలుస్తోందని అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎందరో జాతీయ నాయకులను కమ్యూనిస్టు పార్టీకి అందించిందని, ప్రజా ప్రతినిధులుగా ప్రజా గొంతుకను వినిపించే నేతలను చట్టసభలకు పంపిందన్నారు. సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు జిల్లాలో పార్టీ విస్తరణకు, ప్రజా ప్రతినిధిగా ప్రజా సమస్యల పరిస్కారంకోసం నిత్యం శ్రమిస్తుండటం హర్షణీయమన్నారు. జిల్లాలో ఉన్న పోడుభూముల సమస్యపై, పేదలకు నివేశన స్థలాలు కోసం, రైతాంగ, కార్మిక సమస్యలపై భద్రాద్రి జిల్లా కమ్యూనిస్టు పార్టీ బలమైన ఉద్యమాలు నిర్వహించిందని తెలిపారు. సకాలంలో 2025 సభ్యత్వం పూర్తి చేసి రాష్ట్ర కేంద్రానికి అందించడంపట్ల జిల్లా నాయకత్వాన్ని అభినందించారు. సిపిఐ వందేళ్లు పూర్తిచేసుకుంటున్న సందర్భంగా దేశవ్యాపితంగా శత వసంతోత్సవాలు జరుగుతున్నాయని డిసెంబర్ 26వరకు ఉత్సవాలు జరుపుతామన్నారు. జాతీయ స్థాయిలో, రాష్ట్రాల స్థాయిలో భారీ భహిరంగ సభలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అయన వెంట సిపిఐ జాతీయ నాయకులు రామకృష్ణ పాండే, జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా ఉన్నారు.

## బిసిలకు 42శాతం రిజర్వేషన్ల అమలు సామాజిక న్యాయ సాధన దిశలో చారిత్రాత్మకం

*** బహుజన క్లాస్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్లమ్మల లక్ష్మణ్ గౌడ్**



ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: బిసిలకు విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థల రంగాలలో 42 శాతం రిజర్వేషన్ల అమలు సామాజిక న్యాయ సాధన దిశలో ఒక చారిత్రాత్మక ముందడుగని బహుజన క్లాస్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్లమ్మల లక్ష్మణ్ గౌడ్ అన్నారు. బిసిలకు 42శాతం విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థల రంగాలలో రిజర్వేషన్ పెంచి శాసనసభలో బిల్లు ఏకగ్రీవ ఆమోదం పొందడం పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉపముఖ్యమంత్రి మల్లుభట్టి విక్రమార్కకు, రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో బిసిలు అభివృద్ధి చెందాలంటే 42 శాతం రిజర్వేషన్ అనివార్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బండారి మల్లేశం, జిల్లా ప్రధాన కార్యదర్శి ఇటికాల సుధాకర్, మండల అధ్యక్షులు కాలేరు రాజన్న, కార్యదర్శి ధర్పల్లి రాజేశం, అక్కపల్లి లక్ష్మీపతి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి జిల్లా అధ్యక్షులు ఊట్కూరు అశోక్ గౌడ్ కు ముస్లిం మైనారిటీల సన్మానం



రాజాపేట, ప్రజా స్ఫూర్తి : బిజెపి జిల్లా అధ్యక్షులుగా నియమితులైన ఊట్కూరు అశోక్ గౌడ్ ను సొంత గ్రామమైన, మండలమైన రాజపేట మండల ముస్లిం మైనార్టీలు మంగళవారం మసీదు సమీపంలో శాలువా, పూలమాలలతో సత్కరించి మిఠాయి తినిపించారు. సొంత మండలం అయిన రాజపేట వాసి బిజెపి జిల్లా అధ్యక్షునిగా నియమితులు కావడం సంతోషంగా ఉందని రాజపేట మండలం ముస్లిం మైనారిటీల సంఘం అధ్యక్షులు తయ్యాబలి తెలిపారు.ఈ కార్యక్రమంలో తయ్యాబలి, సలావుద్దీన్, శ్యామ్యాజ్ , ఉస్మాన్, అస్సు, జహంగీర్, తాకీర్, కలీం, అహ్మద్, జాంగిర్, ఖాజా రాజపేట మండల పట్టణ మైనారిటీ సోదరులు పాల్గొన్నారు.

## డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ ఈవి. నర్సింహ రెడ్డి ని కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే



ప్రజాస్ఫూర్తి, కాప్రా : ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని రామంత పూర్ ప్రగతి నగర్ గల ఎంపీపీఎస్ ఇంద్ర నగర్ లో అదనపు తరగతి గదులు ప్రహరీ గోడ నిర్మాణం కోసం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ ఈవి నర్సింహ రెడ్డి ని తన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి వినతపత్రం అందజేశారు. ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్ల గల ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని నర్సింహా రెడ్డి ఎమ్మెల్యే కి తెలియజేశారు.

## ఇఫ్తార్ విందులు మత సామర్యాస్యానికి ప్రతీక

*** బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**



కూకట్ పల్లి, (ప్రజాస్ఫూర్తి) : ఇఫ్తార్ విందులు మతసామర్యాస్యానికి ప్రతికగా నిలుస్తాయని మాజీ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మంగళవారం సాయంత్రం ఓల్డ్ బోయిన్పల్లి లోని బడే మసీదు వద్ద నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ఆయన తో పాటు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్ కుమార్, శంబిపూర్ రాజు కార్పొరేటర్లు నరసింహ యాదవ్ ,జూపల్లి సత్యనారాయణ.. సబియా గౌసుద్దీన్, పండాల సతీష్ గౌడ్, ఆవుల రవీందర్ రెడ్డి ,మాజీ కార్పొరేటర్లు బాబురావు, తూము శ్రవణ్ కుమార్ నాయకులు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదర సోదరీమణులు కటిక ఉపవాస దీక్షలు ఉండి అల్లాహ్ ను స్మరించుకుంటూ ఈ విధంగా ఇఫ్తార్ విందు చేసుకోవడం.. ఈ కార్యక్రమంలో తాను పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని అల్లా దయతో అందరూ కూడా ఆయురారోగ్యాలతో ఉంటూ తాము అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించారు...

# ఆర్గానిక్ ఐస్ క్రీమ్ అందించే ఐస్ బర్గ్ కొత్త ఔట్ లెట్ ప్రారంభం

* ముఖ్య అతిథిగా హాజరైన మురళీ మోహన్
* హైదరాబాద్ కేపీహెచ్ బీలో నూతన స్టోర్ ఏర్పాటు
* నోరూరిస్తున్న రకరకాల ఆర్గానిక్ ఐస్ క్రీమ్ లు



హైదరాబాద్ 18 మార్చి (ప్రజాస్ఫూర్తి) : మన దేశంలోనే మొట్టమొదటి, ఏకైక ఆర్గానిక్ క్రీమరీ అయిన ఐస్‌బర్గ్ ఆర్గానిక్ ఐస్ క్రీమ్స్ తన సేవలను విస్తరించింది. హైదరాబాద్ లోని కేపీహెచ్ బీలో రెండో ఔట్ లెట్ ను గ్రాండ్ గా ఓపెన్ చేసింది. స్టోర్ ప్రారంభోత్సవానికి సినీ నటుడు, నిర్మాత, మాజీ ఎంపీ, జయభేరి గ్రూప్ ఛైర్మన్ మాగంటి మురళీ మోహన్.. ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సీబీఐ మాజీ జేడీ వి.వి లక్ష్మీనారాయణ గౌరవ అతిథిగా పాల్గొన్నారు. ఐస్‌బర్గ్ ఆర్గానిక్ ఐస్ క్రీమ్స్ ఫౌండర్ సుహాస్ తో పాటు పలువురు ప్రముఖులు ఓపెనింగ్ సెరిమోనీకి హాజరయ్యారు. ఐస్‌బర్గ్ ఆర్గానిక్ ఐస్‌క్రీమ్స్ 2013 నుంచి ఆర్గానిక్ ఐస్ క్రీం ఇండస్ట్రీలో అగ్రగామిగా ఉంది. 2018లో ఈ బ్రాండ్ పూర్తిగా ఆర్గానిక్ విధానంలోకి మళ్లింది. ఏ2 దేశీ ఆవు పాలు, ఆర్గానిక్ యెల్లో బటర్ తో పాటు సహజసిద్ధమైన తీపి పదార్థాలైన ధాగా మిశ్రీ, కొకనట్ షుగర్, బెల్లం వంటి వాటితో రుచికరమైన మనసుదోచే ట్రీట్ ను అందిస్తోంది. గోంధ్ గమ్ & గ్వార్ గమ్ తో పేటెంట్ పొందిన ప్రిజర్వేటివ్‌రహిత ఫార్ములాతో ఐస్ బర్గ్ ప్రతి స్కూప్ లో అత్యంత నాణ్యమైన, ఆరోగ్యకరమైన టేస్ట్ ను ఆస్వాదించొచ్చు.ఇక, కేపీహెచ్ బీలోని కొత్తఔట్ లెట్ లో ఐస్‌బర్గ్..ఒకరూపాయికేగ్రాము ఆర్గానిక్ ఐస్ క్రీమ్ ను అందిస్తోంది. హైదరాబాద్ లో ఇలాంటి కాన్సెప్ట్ ఇదే తొలిసారి కావడం విశేషం..! ప్రీమియం నట్స్, డీహైడ్రేటెడ్ ఫ్రూట్స్, ఆర్గానిక్ సిరప్ లతో పాటు 40కి పైగా ఆర్గానిక్ టాపింగ్స్ తో కస్టమర్లకు మధురానుభూతిని కలిగిస్తోంది ఈ ఔట్ లెట్..! డెత్ బై చాక్లెట్ సండేస్, ఆర్టిసానల్ ఐస్ క్రీం కేక్స్ వంటి సిగ్నేచర్ ఆఫర్ లు ఇప్పటికే హైదరాబాదీలను అమితంగా ఆకట్టుకున్నాయి. ఈ సక్సెస్ ఇచ్చిన స్ఫూర్తితో ఐస్‌బర్గ్ ఆర్గానిక్ ఐస్ క్రీమ్స్... కేపీహెచ్ బీ, బేగంపేట ఔట్ లెట్స్ లో లగ్జరీ లాంజ్ కాన్సెప్ట్ తో డెజర్ట్ రుచుల అనుభూతిని మరింత మెరుగుపర్చేందుకు సిద్ధమైంది. దీనికి కేపీహెచ్ బీలోని కొత్త ఔట్ లెట్ వేదికగా మారింది. పూర్తి ప్రీమియం యాంబియన్స్ తో వరల్డ్ క్లాస్ ఆర్గానిక్ ట్రీట్స్ ను అందించేందుకు రెడీగా ఉంది. అటు, ఆరు నెలల క్రితం మాదాపూర్ లోనూ ఐస్‌బర్గ్ ఆర్గానిక్ ఐస్ క్రీమ్స్ స్టోర్ ఏర్పాటైంది. అది సక్సెస్ ఫుల్ గా రన్ అవుతూ.. అనతి కాలంలోనే ఎంతో మందికి ఫేవరెట్ స్పాట్ గా మారింది. వీకెండ్స్ లో ఈ ఔట్ లెట్ మొత్తం ఐస్ క్రీమ్ లవర్స్ తో నిండిపోతుంది. రష్ విపరీతంగా ఉంటుంది. అలాంటి సక్సెస్ ను మిగితా స్టోర్స్ లో కూడా తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నామని ఐస్‌బర్గ్ ఆర్గానిక్ ఐస్ క్రీమ్స్ ఫౌండర్ సుహాస్ ధీమా వ్యక్తం చేశారు. అందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నామని చెప్పారు. కస్టమర్లు తమపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని.. వారి సహకారాన్ని రాబోయే రోజుల్లో కూడా ఇలాగే అందించాలని కోరారు.

## ఘనంగా యలమూరి పెంచల్ రెడ్డి వర్ధంతి



జగద్గిరి గుట్ట, (ప్రజాస్ఫూర్తి): భగత్ సింగ్ నగర్ వ్యవస్థాపకులు స్వర్గీయ యలమూరి పెంచల్ రెడ్డి 28 వర్ధంతి సభ చింతల్ డివిజన్ పరిధి భగత్ సింగ్ నగర్ లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ టి లక్ష్మారెడ్డి పాల్గొని బస్తీ నాయకులు, ప్రజలతో కలిసి యలమూరి పెంచల్ రెడ్డి విగ్రహానికి, షహీద్ భగత్ సింగ్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం . వారు చేసిన త్యాగాలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన తో పాటు దళిత చైతన్య కళామండలి అధ్యక్షులు నిషాని చందర్, భగత్ సింగ్ నగర్ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి బి సత్యం, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు జెల్లా వెంకటేష్ పలువురు ప్రసంగిస్తూ స్వర్గీయ యలమూరు పెంచల్ రెడ్డి త్యాగాలను కొనియాడారు.భగత్ సింగ్ నగర్ నిర్మాణం సాహసంతో, త్యాగాలతో కూడుకున్నదని గుర్తు చేసుకున్నారు. పేద ప్రజలకు గూడు కల్పించే విషయంలో తమ ప్రాణాలను సైతం త్యాగం చేసిన గొప్ప వ్యక్తిగా పెంచల్ రెడ్డి అని కొనియాడారు.

## ఒకే దేశం ఒకే ఎన్నిక ద్వారా దేశ పురోగతి సాధిస్తుంది

* వన్ నేషన్ వన్ ఎలక్షన్ రాష్ట్ర కన్వీనర్ కె కృష్ణసాగర్ రావు



యాదాద్రి భువనగిరి, (ప్రజాస్ఫూర్తి) : ఒకే దేశం ఒకే ఎన్నిక ద్వారా దేశ పురోగతి సాధిస్తుందని వన్ నేషన్ వన్ ఎలక్షన్ రాష్ట్ర కన్వీనర్ కె కృష్ణసాగర్ రావు అన్నారు. మంగళవారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హజరై మాట్లాడుతూ ఎన్నికల ఖర్చు తగ్గుతుందని ప్రజాస్వామ్యం ఎన్నికల నోటిఫికేషన్ లేకుండా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆటంకాలు లేకుండా సత్వర అభివృద్ధి జరుగుతుందన్నారు. అవినీతి లేని భారతం నిర్మించడం జరుగుతుందని భారత ప్రధాని నరేంద్ర మోడీ తీసుకొచ్చారు అన్ని తెలిపారు, ప్రజల్లోకి విస్తృతంగా తీసుక వెళ్లాలని పిలుపునిచ్చారు, ఈ దేశ ప్రధాని తీసుకున్న అన్ని కూడా మంచి ఫలితాలు లభించాయి ఇది కూడా అలాగే మంచి ఫలితం ఇస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అశోక్ గౌడ్ మాట్లాడుతూ అన్ని మండలాలలో ఒకే దేశం ఒకే ఎన్నిక కార్యశాల నిర్వహించి ప్రజల్లోకి అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వన్ నేషన్ వన్ ఇండక్షన్ జిల్లా కోకన్వీనర్ పిసారి తిరుమల్ రెడ్డి, ముచ్చల సాయి కిరణ్, బిజెపి నాయకులు పాశం భాస్కర్, గూడూరు నారాయణరెడ్డి, పోతంశెట్టి రవీందర్, సిఎన్ రెడ్డి దాసరి మల్లేశం, కర్నాటి ధనుంజయ్, ఎలె చంద్రశేఖర్, మాయ దశరథ, పట్నం శ్రీనివాస్, నీలం రమేష్, కోళ్ల బిక్షపతి, పన్నాల చంద్రశేఖర్ రెడ్డి, వైజయంతి, మహేశ్వరి, యట పెంటయ్య, కందురి అచ్చయ్య ,పట్నం కపిల్, కస్తూరి మాధురి, ఫకీర్ రాజేందర్ రెడ్డి, దశరథ, సురేష్ రెడ్డి, వినోద్, శ్రీధర్ రెడ్డి, రమేష్, కృష్ణ, గంగేష్ ,కుమార్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా మాజీ మంత్రి తూళ్ళ దేవేందర్ గౌడ్ జన్మదిన వేడుకలు



మేడ్చల్ , (ప్రజాస్ఫూర్తి ) : ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర తెలుగు దేశం పార్టీ మాజీ మంత్రి అపర భగీరథుడు తూళ్ళ దేవేందర్ గౌడ్ 73 వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగాతెలంగాణ తెలుగు దేశం పార్టీ మాజీ కార్యదర్శి నీరు కొండ సతీష్ బాబు, మేడ్చల్ జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు గడ్డమిడి రాములు యాదవ్, తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకుడు భింగి బిక్షపతి గౌడ్ టీ ఎన్ ఎస్ ఫ్ రాష్ట్ర నాయకుడు శివనంద్ బి జె ఆర్ కాలనీ అధ్యక్షుడు ఎస్ ఎ రహీమ్ లు తుక్కుగూడ లోని ఆయ న నివాసానికి వెళ్లి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మేడ్చల్ నియోజక వర్గానికె కాకుండా ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం లోని బడుగు బలహీన వర్గాలకు అభివృద్ధి ఫలాలు అందరికీ అందించారన్నారు.




## ఆధార్- ఓటరు కార్డు అనుసంధానంపై ఈసీ కీలక ప్రకటన

దిల్లీ: ఓటరు జాబితాల తయారీలో అక్రమాలు జరిగాయంటూ విపక్షాలు తీవ్రస్థాయితో విమర్శిస్తున్న వేళ కేంద్ర ఎన్నికల సంఘం కీలక సమావేశం నిర్వహించింది. ఈ సందర్భంగా ఆధార్‌తో ఓటరు కార్డు అనుసంధానంపై కీలక ప్రకటన చేసింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 326, ప్రజాప్రాతినిధ్య చట్టం 1950, సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు లోబడి ఈ అనుసంధాన ప్రక్రియ చేపట్టనున్నట్లు తెలిపింది. ఇందుకోసం యూనిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా, ఈసీ సాంకేతిక నిపుణుల మధ్య త్వరలోనే చర్చలు ప్రారంభం అవుతాయని ఓ ప్రకటనలో పేర్కొంది. కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్, కమిషనర్లు సుఖ్‌బిర్ సింగ్ సందు, వివేక్ జోషీలు మంగళవారం కేంద్ర హోంశాఖ కార్యదర్శి, లెజిస్లేచర్ కార్యదర్శి (న్యాయ మంత్రిత్వశాఖ), ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖ కార్యదర్శి, యూఐడీఏఐ సీఈవోతో పాటు ఈసీ సాంకేతిక నిపుణులతో సమావేశమై చర్చించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 326 ప్రకారం.. భారతీయ పౌరులకు మాత్రమే ఓటు హక్కు ఉంటుంది. అయితే, ఆధార్ కేవలం వ్యక్తి గుర్తింపును మాత్రమే నిర్ధారించగలిగే పత్రం. అందువల్ల ఓటర్ల గుర్తింపు కార్డుని ఆధార్‌తో అనుసంధానించడం రాజ్యాంగంలోని ఆర్టికల్ 326, ప్రజాప్రాతినిధ్య చట్టం 1950లోని సెక్షన్లు 23(4), 23(5), 23(6) నిబంధనలు, 2023లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పునకు అనుగుణంగా చేయాలని ఈ భేటీలో నిర్ణయించారు. ఇందులో భాగంగా యూఐడీఏ, ఈసీ టెక్నికల్ నిపుణుల మధ్య చర్చలు త్వరలోనే ప్రారంభం కానున్నాయని కేంద్ర ఎన్నికల సంఘం పేర్కొంది.

## తెదేపా కార్యకర్త రామకృష్ణ హత్య.. చిత్తూరు జిల్లా పోలీసు శాఖలో ప్రక్షాళన

చిత్తూరు: పుంగనూరులో తెలుగు దేశం పార్టీ కార్యకర్త రామకృష్ణ హత్య అనంతరం చిత్తూరు జిల్లా పోలీసు శాఖలో భారీగా ప్రక్షాళన జరిగింది. పెద్ద ఎత్తున ఏఎస్సైలు, హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లను బదిలీ చేస్తూ జిల్లా ఎస్పీ మణికంఠ మంగళవారం ఆదేశాలు జారీ చేశారు. పుంగనూరు అర్బన్ పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుళ్లు నాగరాజు, నవీన్‌రెడ్డి పాతుకుపోయారు. కూటమి ప్రభుత్వం వచ్చినా వీరినే కొనసాగించడంతో హవా సాగిస్తున్నారు. వైకాపా నేతలకు వీరు పరోక్షంగా సహకరిస్తున్నారనే ఆరోపణలున్నాయి. ఈ నేపథ్యంలో 219 మంది పోలీస్ సిబ్బందిని బదిలీ చేస్తూ ఎస్పీ ఆదేశాలు జారీ చేశారు.

## మే 20న దేశవ్యాప్త కార్మిక సమ్మెకు పిలుపు..!



దిల్లీ: దేశవ్యాప్త సమ్మెకు పలు కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి. మే 20న ఈ సమ్మె జరగనుంది. లేబర్ కోడ్ రద్దు చేయడం, ప్రైవేటీకరణను నిలిపివేయడం, ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ ద్వారా క్రమం తప్పకుండా సంప్రదింపులు జరపాలనే డిమాండ్లతో ఈ సమ్మె నిర్వహించనున్నాయి. నెలవారీ కనీస వేతనం రూ. 26,000, ఉద్యోగుల పెన్షన్ పథకం కింద నెలవారీ పెన్షన్ రూ. 9,000 అందించడం కూడా సంఘాల డిమాండ్లలో ఉన్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే విరాళాలతో ప్రత్యేక నిధిని ఏర్పాటు చేసి.. దాని ద్వారా ఏ పథకం కిందకు రాని వారికి నెలకు రూ. 6,000 ఇవ్వాలని కూడా యూనియన్ నాయకులు డిమాండ్లు వినిపించనున్నారు. కేంద్ర కార్మిక సంఘాలు, స్వతంత్ర రంగాల సమాఖ్యలు, వివిధ సంఘాల ఆధ్వర్యంలో కార్మిక జాతీయ సమావేశం నిర్వహించాయి. రెండు నెలల పాటు ప్రచారం జరపాలని కార్మిక సంఘాలన్నీ కలిపి ఈ నిర్ణయం తీసుకున్నాయి. మే 20న దేశవ్యాప్త సమ్మెను నిర్వహించనున్నాయి. "రెండు నెలల తర్వాత నిర్వహించే సమ్మె.. భవిష్యత్తులో కార్మికులు, రైతుల దేశవ్యాప్త నిర్ణయాత్మక పోరాటాలకు నాంది పలుకుతుంది'' అని ఓ ప్రకటనలో పేర్కొన్నాయి. దేశంలో నిరుద్యోగం, పేదరికం, అసమానతలకు వ్యతిరేకంగా ఈ పోరాటం కొనసాగిస్తున్నట్లు కార్మిక సంఘాలు తెలిపాయి. కార్మిక వ్యతిరేక విధానాలు, శ్రామికుల సమస్యలను పరిష్కరించేందుకు ఎన్డీయే సర్కార్‌కు వ్యతిరేకంగా సమ్మె జరుగుతుందని పేర్కొన్నాయి.

## రాహుల్ గాంధీకి నిబంధనలు అర్థం కాలేదు: భాజపా



కుంభమేళా తొక్కిసలాటలో మృతి చెందిన వారికి ప్రధాని నరేంద్రమోదీ నివాళులర్పించలేదని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. కుంభమేళా భారత సంస్కృతి, సంప్రదాయాలు, చరిత్రను ప్రతిబింబించిందంటూ ప్రధాని చెప్పిన మాటలకు తాను మద్దతు ఇస్తానని అన్నారు. అయితే నివాళి అర్పించకపోవడాన్ని తాను వ్యతిరేకిస్తానని చెప్పారు. "కుంభమేళాకు వెళ్లిన యువత దేశ ప్రధాని నుంచి మరో మాట వినాలని అనుకున్నారు. వారికి ఉద్యోగాలు కావాలి'' అని పార్లమెంట్ బయట మీడియాతో మాట్లాడారు. ప్రజాస్వామ్య నిర్మాణం ప్రకారం.. ప్రధాని తర్వాత లోక్‌సభలో ప్రతిపక్ష నేతకు మాట్లాడే అవకాశం ఉండాలని, ఈ నవ భారతంలో తనకు అవకాశం ఇవ్వలేదని అధికారపక్షంపై విమర్శలు చేశారు. విపక్షాలు తమ గళాన్ని వినిపించేందుకు తగిన అవకాశాలు ఇవ్వడం లేదని వయనాడ్ ఎంపీ ప్రియాంకా గాంధీ అన్నారు. ఈ విమర్శలపై భాజపా స్పందించింది. రాహుల్ గాంధీకి లోక్ సభ నియమాలు అర్థంకాలేదని కేంద్రమంత్రి గిరిరాజ్ సింగ్ తమ చర్యలను సమర్థించుకున్నారు. "ప్రధాని లేక మంత్రులు సభలో మాట్లాడుతున్నప్పుడు.. ఇతరులు మాట్లాడేందుకు అనుమతి లేదు. ఇదే విషయాన్ని ఆయనకు వెల్లడించాం. కానీ మీడియా ముందు ఈ తరహా ప్రకటనలు చేస్తున్నారు'' అని ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రధాని మోదీ ఈ రోజు లోక్‌సభలో ప్రసంగించిన సంగతి తెలిసిందే. మహాకుంభమేళా విజయం అందరూ కలసికట్టుగా చేసిన కృషికి నిదర్శనమని అన్నారు. "ప్రపంచం మొత్తం భారతదేశ శక్తిసామర్థ్యాలను కుంభమేళా రూపంలో చూసింది. మన బలాన్ని అవమానించే వారికి ఈ కార్యక్రమం తగిన సమాధానం ఇచ్చింది. ఇక భారత సంప్రదాయాలను కొత్తతరం గౌరవంతో స్వీకరిస్తోంది'' అని మోదీ మాట్లాడారు. గతేడాది శ్రీరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ సందర్భంగా దేశం మొత్తం ఎలా పులకించిపోయిందో కుంభమేళాలోనూ అలాంటి ఐక్యతే కనిపించిందన్నారు. ప్రతీ 12 ఏళ్లకు ఓసారి నిర్వహించే ఈ మహా కుంభమేళా జనవరి 13న మొదలుకాగా.. ఫిబ్రవరి 26 వరకు కొనసాగింది. ఇక ఈ ప్రసంగంపై ప్రశ్నలు వేయడానికి అనుమతి లభించకపోవడంతో విపక్షాలు తీవ్ర నిరసన వ్యక్తంచేశాయి. దాంతో సభ వాయిదా పడింది.

# వివాదాస్పద, ప్రభుత్వ భూముల వివరాలు వెల్లడించాలి.. హైకోర్టులో పిటిషన్

హైదరాబాద్: తెలంగాణ వ్యాప్తంగా ఉన్న వివాదాస్పద భూములు, ప్రభుత్వ భూముల గురించి తెలిసేలా సంబంధిత కార్యాలయాల్లో వివరాలు తెలిపేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలంటూ దాఖలైన పిల్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. విశ్రాంత ఉద్యోగి చంద్రసేనారెడ్డి దాఖలు చేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యంపై సీజే ధర్మాసనం విచారణ చేపట్టింది. చట్టప్రకారం ప్రభుత్వ భూములు, వివాదాస్పద భూములను రెవెన్యూ కార్యాలయాలతో పాటు, స్థానిక సంస్థల కార్యాలయాల్లోనూ ప్రచురించి అందరికీ కనిపించేలా ఏర్పాటు చేయాలని చంద్రసేనారెడ్డి కోర్టును కోరారు. దీనివల్ల




అమాయకులు వివాదాస్పద భూములు, భవనాలను కొనుగోలు చేయకుండా జాగ్రత్త పడతారని పిటిషనర్ తరఫు న్యాయవాది వాదించారు. వాదనలు విన్న హైకోర్టు ధర్మాసనం.. రెవెన్యూ శాఖ ముఖ్యకార్యదర్శికి నోటీసులు జారీ చేస్తూ విచారణను వచ్చే వారానికి వాయిదా వేసింది.

# యాదగిరిగుట్ట ఆలయానికి ధర్మకర్తల మండలి

**: మంత్రి కొండా సురేఖ**

హైదరాబాద్: యాదగిరిగుట్ట ఆలయానికి ధర్మకర్తల మండలిని ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు మంత్రి కొండా సురేఖ తెలిపారు. మంగళవారం అసెంబ్లీలో మంత్రి మాట్లాడుతూ.. 18 మంది సభ్యులతో వైటీడీ బోర్డు ఉంటుందని చెప్పారు. బోర్డు పదవీకాలం రెండు సంవత్సరాలుగా నిర్ణయించామని, బోర్డు ఛైర్మన్, సభ్యులకు ఎలాంటి జీత భత్యాలు ఉండవన్నారు. "వైటీడీ బోర్డు కూడా విద్యా సంస్థలను స్థాపించవచ్చు,



నిర్వహించవచ్చు. యాదగిరిగుట్టలో ఆధ్యాత్మిక, వేద విద్యా సంస్థలను స్థాపించవచ్చు. వైటీడీకి బడ్జెట్ ఆమోదం ప్రభుత్వం ద్వారానే జరుగుతుంది. ఐఏఎస్ అధికారి ఈవోగా ఉంటారు. గతంలో యాదగిరిగుట్టలో భక్తులకు సరైన వసతులు లేవు. ఈ ప్రభుత్వం రూ.కోట్లు ఖర్చు చేసి వసతులు కల్పించింది. ఇంకా మెరుగు పరిచేందుకే యాదగిరిగుట్ట పాలక మండలి ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. సమర్థమైన పాలక మండలిని నియమించి యాదగిరిగుట్ట క్షేత్రాన్ని మరింత అభివృద్ధి చేస్తాం. ఏడాదికి రూ.100 కోట్ల ఆదాయం వచ్చే ఆలయాలన్నీ దేవాదాయశాఖ పరిధిలోకి వస్తాయి" అని మంత్రి కొండా సురేఖ తెలిపారు.

# ఎస్సీ వర్గీకరణ బిల్లుకు తెలంగాణ శాసనసభ ఆమోదం

హైదరాబాద్: ఎస్సీ వర్గీకరణ బిల్లుకు తెలంగాణ శాసనసభ ఆమోదం తెలిపింది. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి దళితులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. పార్టీలో, ప్రభుత్వంలో ఎస్సీలకు కాంగ్రెస్ పార్టీ ఎన్నో అవకాశాలు ఇచ్చిందన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లుపై చర్చ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. "బాబూ జగ్జీవన్‌రామ్‌కు కేంద్రంలో వివిధ శాఖల బాధ్యతలు అప్పగించి గౌరవించింది. దేశంలోనే తొలిసారిగా ఎస్సీ వ్యక్తి దామోదరం సంజీవయ్యను సీఎంగా చేసింది కాంగ్రెస్ పార్టీ. ఉమ్మడి రాష్ట్రంలోనూ ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం జరిగింది. దశాబ్దాలుగా సాగిన పోరాటంలో ఎంతో మంది ప్రాణాలు అర్పించారు. 2004లో ఉషా మెహ్రా కమిటీ వేసి సమస్య పరిష్కరించడానికి కాంగ్రెస్ ప్రయత్నించింది. ఇన్నాళ్లకు నేను సీఎంగా ఉండగానే సమస్య పరిష్కారం కావటం సంతోషకరం. సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన గంటలోపే ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా నిర్ణయం ప్రకటించాం. వెంటనే ఉత్తమ్ నేతృత్వంలో మంత్రివర్గ ఉపసంఘం నియమించాం. మంత్రివర్గ ఉపసంఘం సూచన మేరకు షమీమ్ అక్తర్ కమిషన్ నియమించాం. కమిషన్.. ప్రజల నుంచి 8,681 ప్రతిపాదనలు స్వీకరించింది. కమిషన్ నివేదికను ఏ



మాత్రం మార్చకుండా ఆమోదించాం. 59 ఎస్సీ ఉపకులాలను 3 గ్రూపులుగా కమిషన్ విభజించింది. 59 కులాలు ఇప్పటివరకు పొందిన ప్రయోజనాల ఆధారంగా కమిషన్ సిఫార్సులు చేసింది" అని సీఎం వివరించారు. ఎస్సీ వర్గీకరణ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించిన సభ్యులకు సీఎం కృతజ్ఞతలు తెలిపారు.

# అసెంబ్లీ ఆవరణలో భాజపా ఎమ్మెల్యేల బైఠాయింపు

హైదరాబాద్: తెలంగాణ అసెంబ్లీ ఆవరణలో భాజపా ఎమ్మెల్యేలు బైఠాయించారు. ఆ పార్టీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు పాయల్ శంకర్, పాల్వాయి హరీశ్, ధన్‌పాల్ సూర్యనారాయణ తదితరులు నిరసన తెలిపారు. మంగళవారం ఉదయం బీజేవైఎం ఆధ్వర్యలో చేపట్టిన అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో ఏలేటి మహేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఆయన్ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఆ తర్వాత అసెంబ్లీ వద్దకు తీసుకొచ్చారు. అయితే ఏలేటి మహేశ్వర్‌రెడ్డిని రోడ్లపై తిప్పారంటూ భాజపా ఎమ్మెల్యేలు అసెంబ్లీ వద్ద ఆందోళన చేపట్టారు. పోలీసుల వైఖరిని ఖండిస్తూ నల్లబ్యాడ్జీలు ధరించి నిరసనకు దిగారు.

# ఆర్‌ఆర్‌ఆర్ పూర్తయితే హైదరాబాద్ రూపురేఖలు మారిపోతాయి

**: కోమటిరెడ్డి**

హైదరాబాద్: హైదరాబాద్ మహానగరం చుట్టూ నిర్మించే ఆర్‌ఆర్‌ఆర్ గురించి కేంద్ర మంత్రి గడ్కరీతో తో చర్చలు జరిపినట్లు మంత్రి కోమటిరెడ్డి తెలిపారు. ఆర్‌ఆర్‌ఆర్ దక్షిణభాగం అలైన్‌మెంట్ పూర్తి చేసి పంపుతామని చెప్పినట్లు వెల్లడించారు. శాసన మండలిలో మంత్రి మాట్లాడుతూ.. ఈ ప్రాజెక్టు పూర్తయితే హైదరాబాద్ రూపురేఖలు మారిపోతాయన్నారు. భారాస మాదిరిగా తమకు రోడ్లు అమ్ముకునే అలవాటు లేదని విమర్శించారు. "ఆర్‌ఆర్‌ఆర్ గురించి కేంద్ర మంత్రి గడ్కరీని ఏడుసార్లు కలిశాను. రెండు నెలల్లో పనుల ప్రారంభానికి కేంద్ర మంత్రి హామీ ఇచ్చారు. మూడున్నర నుంచి నాలుగేళ్లలో దీనిని పూర్తి చేస్తాం" అని కోమటిరెడ్డి స్పష్టం చేశారు.



# ఎంపీ డీకే అరుణ ఇంట్లోకి చొరబాటు.. పోలీసుల అదుపులో నిందితుడు

హైదరాబాద్: భాజపా ఎంపీ డీకే అరుణ ఇంట్లో చొరబడిన వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితుడిని దిల్లీకి చెందిన అక్రమ్‌గా గుర్తించారు. అతడిని వెస్ట్ జోన్ డీసీపీ విజయ్‌కుమార్, జూబ్లీహిల్స్ పోలీసులు విచారిస్తున్నారు. ఎంపీ ఇంట్లోకి చొరబడేందుకు గల కారణాలను తెలుసుకుంటున్నారు. అక్రమ్ గతంలో హైదరాబాద్‌లోని పాతబస్తీ, దిల్లీలోని పలు ప్రాంతాల్లో చోరీలకు పాల్పడినట్లు సమాచారం. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో సీపీ సీవీ ఆనంద్ సోమవారం ఎంపీ ఇంటికి చేరుకుని వివరాలను సేకరించిన విషయం తెలిసిందే. ఆదివారం తెల్లవారుజామున 4 గంటల సమయంలో జూబ్లీహిల్స్ రోడ్ నంబరు 56లోని ఎంపీ నివాసంలోకి నిందితుడు ముసుగు ధరించి ఇంటి వెనుక నుంచి లోపలికి ప్రవేశించాడు. సీసీ కెమెరా వైర్లను కత్తిరించి, సుమారు గంట పాటు ఇంట్లో తిరిగి అక్కడి నుంచి జారుకొన్నాడు. ఆమె కుమార్తె ఉదయం నిద్రలేచి చూసేసరికి ఇల్లంతా చిందరవందరగా ఉంది. వంట గది కిటికీ గ్రిల్ తొలగించడం గమనించారు. దీనిపై ఎంపీ డ్రైవర్ లక్ష్మణ్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో విచారణ చేపట్టి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు.



# భయంతోనే విష్ణుప్రియ, టేస్టీ తేజ పోలీసు విచారణకు రాలేదు!: శేఖర్ బాషా

బెట్టింగ్ యాప్స్ ప్రమోటింగ్ కేసులో హైదరాబాద్ పోలీసుల విచారణకు విష్ణుప్రియ, టేస్టీ తేజ గైర్హాజరయ్యారు. వారి తరఫున పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో బిగ్‌బాస్ ఫేమ్ ఆర్‌జే శేఖర్ బాషా వచ్చి వివరణ ఇచ్చారు. ప్రస్తుతం విష్ణుప్రియ, టేస్టీ తేజ షాక్‌లో ఉన్నారని.. కేసుపై భయంతో రాలేదని శేఖర్ బాషా వెల్లడించారు. మూడు రోజుల తర్వాత హాజరయ్యేందుకు గడువు కోరగా.. పోలీసులు అంగీకరించారని తెలిపారు. ఇక నుంచి లీగల్, ఇల్లీగల్ బెట్టింగ్ యాప్స్.. వేటికైనా ప్రచారం చేయకూడదని బిగ్‌బాస్ గ్రూపు సభ్యులంతా నిర్ణయించుకున్నట్లు వెల్లడించారు. మరోవైపు పోలీసులు సైతం ఈ కేసులో నిందితులుగా ఉన్న 11 మందికి అధికారికంగా నోటీసులు ఇచ్చేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.



# హైదరాబాద్ కుర్రాడు అదరగొట్టాడు.. రూ.3 కోట్ల ప్యాకేజీతో ఉద్యోగం

హైదరాబాద్ కుర్రాడు అదరగొట్టాడు. ఒకటి కాదు.. రెండు కాదు.. ఏకంగా రూ.3 కోట్ల వార్షిక వేతనంతో ఉద్యోగం సాధించి భళా అనిపించాడు. హైదరాబాద్‌లోని ఎల్బీనగర్ చిత్రా లేఅవుట్‌కు చెందిన గుడె సాయి దివేశ్ చౌదరి అమెరికాలోని ప్రముఖ చిప్ తయారీ సంస్థ ఎన్విడియాలో ఉద్యోగం సాధించి అందరి ప్రశంసలు అందుకున్నాడు. దివేశ్ తండ్రి కృష్ణ మోహన్ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుండగా, తల్లి.. రమాదేవి పబ్లిక్ స్కూల్‌లో టీచర్‌గా పదేళ్ల పాటు పనిచేశారు. సాయి దివేశ్ విద్యాభ్యాసం ఐదో తరగతి నుంచి పదో తరగతి వరకు రమాదేవి పబ్లిక్ స్కూల్‌లోనే కొనసాగింది. ఇంటర్‌లో మెరుగైన స్కోరు సాధించి ఎన్ఐటీ కురుక్షేత్రలో కంప్యూటర్ సైన్స్ విభాగంలో ఇంజినీరింగ్ అభ్యసించారు. అక్కడే న్యూటానిక్స్ కంపెనీలో రూ.40లక్షల వార్షిక వేతనంతో ఉద్యోగం సాధించాడు. అనంతరం లాస్‌ఏంజెల్స్‌లోని యూనివర్సిటీ ఆఫ్ సదరన్ కాలిఫోర్నియాలో క్లౌడ్, ఏఐ టెక్నాలజీలో ఎంఎస్ పూర్తి చేసిన దివేశ్ చౌదరి.. ఎన్విడియా కంపెనీలో డెవలప్‌మెంట్ ఇంజినీర్ ఉద్యోగానికి ఎంపికయ్యాడు. చిన్నప్పట్నుంచి చదువుల్లోనే కాకుండా.. క్రీడలు, కాంపిటిటివ్ ఈవెంట్స్‌లోనూ ముందుండేవారు. ప్రస్తుతం ఏఐ ఆధారిత యాప్‌ను అభివృద్ధి చేస్తున్నారు.

# ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిపై కేసు నమోదు

హైదరాబాద్, రెజిమెంటల్ బజార్: ఎల్బీనగర్ భారాస ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదైంది. సుధీర్‌రెడ్డి తనను కులం పేరుతో దూషించారని హస్తినాపురం కార్పొరేటర్ సుజాత ఫిర్యాదు చేశారు. ఈమేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.





# బార్లీ నీటితో ప్రయోజనాలెన్నో

ఎండలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయి. వేడిమి తాపంతో అనేక ఆరోగ్య సమస్యలు వస్తుంటాయి. వేసవి వేడిని తగ్గించడానికి, ఆరోగ్య సమస్యలకు చెక్ పెట్టడానికి బార్లీ వాటర్ ఎంతగానో ఉపయోగపడుతుందని నిపుణులు చెబుతున్నారు. బార్లీ నీరు వల్ల చాలా ఆరోగ్య ప్రయోజనాలున్నాయి. ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది కొలెస్ట్రాల్ తగ్గించడంలో సాయపడుతుంది. గట్ బాక్టీరియాను సమతుల్యం చేయడంలో సహాయపడుతుంది. మన ఆరోగ్యంలో గట్ బ్యాక్టీరియా ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. బార్లీ ఆధారిత ఆహారాన్ని తీసుకోవడం వల్ల బాక్టీరాయిడ్స్ అనే గట్ బ్యాక్టీరియా తగ్గుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. శరీర వేడిని తగ్గించి తక్షణ శక్తిని అందించే గుణాలు బార్లీ వాటర్‌లో మెండుగా ఉంటాయి. బార్లీలో ఫైబర్, క్యాల్షియం, ఐరన్, మాంగనీస్, మెగ్నీషియం, జింక్, కాపర్, విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు తగినతంగా కలిగి ఉంటాయి. సమ్మర్ లో బార్లీ వాటర్ తాగితే ఎలాంటి ఆరోగ్య ప్రయోజనాలు ఉ

## అజీర్తిని దూరం చేస్తుంది

బార్లీ వాటర్ రక్తపోటును అదుపులో ఉంచుతుంది. రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచి.. టైప్ 2 డయాబెటిస్ ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. మధుమేహం ఉన్నవారు తమ రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను నియంత్రించేందుకు బార్లీ వాటర్ తాగొచ్చు. ఎండల ప్రభావం పడకుండా ఉండాలన్న, వడదెబ్బ తగలకుండా ఉండాలన్న ఈ నీళ్లు తాగాల్సిందే. బార్లీ నీళ్లు తాగితే జీర్ణాశయం కూడా చాలా శుభ్రపడుతుంది. అజీర్తి దూరమవుతుంది. పిల్లలకు బార్లీ నీళ్లు తాగిస్తే మంచి ఫలితం ఉంటుంది. మలబద్దకం వంటి సమస్యలు దరి చేరవు. గర్భిణులు రోజూ బార్లీనీళ్లు తాగితే మరీ మంచిది. కాళ్ల వాపు సమస్య వారి దరిచేరదు. రోజులో ఉదయం, సాయంత్రం బార్లీ నీళ్లు తాగితే బిడ్డ ఆరోగ్యం కూడా బాగుంటుంది. అలసట కూడా త్వరగా రాదు. బరువు తగ్గాలనుకునే వారికి కూడా బార్లీ నీళ్లు బాగా ఉపయోగపడతాయి. రక్తంలో కొలెస్ట్రాల్ శాతాన్ని తగ్గిస్తాయి. దీని ద్వారా గుండె సంబంధిత వ్యాధులు దూరంగా ఉంటాయి. మహిళలను తరచూ బాధించే ప్రధాన సమస్య మూత్రనాళ ఇన్ఫెక్షన్. ఈ సమస్యను దూరం చేసుకోవాలంటే ప్రతి రోజు ఉదయాన్నే గ్లాసు బార్లీ నీళ్లు తాగితే మంచి ఫలితం ఉంటుంది. మూత్రంలో ఇన్ఫెక్షన్లు కలిగే కారకాలు, వ్యర్థాలు బయటికి పోతాయి. చిన్న చిన్న రాళ్లు కూడా కరిగిపోతాయి.



## కొలెస్ట్రాల్ తగ్గిస్తుంది

బార్లీ వాటర్ లేదా బార్లీ టీ తాగడం వల్ల కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. బార్లీలో ఎల్‌డీఎల్ కొలెస్ట్రాల్‌ను అణచివేసి, గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరిచే రసాయనాలను టోకాల్స్ అని పిలుస్తారు. బార్లీ నీరు గుండె జబ్బుల సంభవాన్ని తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. ఎందుకంటే పానీయంలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు గుండెపై ఆక్సీకరణ ఒత్తిడితో పోరాడుతాయి. పానీయం గుండె జబ్బులు మరియు అధిక కొలెస్ట్రాల్ రెండింటినీ సమర్థవంతంగా పోరాడటానికి సహాయపడుతుంది.



## రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది

బార్లీ నీరు రక్తంలో చక్కెరను నియంత్రించడంలో సహాయపడుతుందని రుజువు చేసే వివిధ పరీక్షలు ఉన్నాయి. మధుమేహ వ్యాధిగ్రస్తులు శరీరంలో బ్లడ్ షుగర్ స్పైక్‌ను నియంత్రించడానికి తీపి లేని బార్లీ నీటిని క్రమం తప్పకుండా తాగాలి. బార్లీ నీరు మధుమేహ వ్యాధిగ్రస్తులకు ప్రయోజనం చేకూరుస్తుంది, ముఖ్యంగా రక్తంలో చక్కెరను నిర్వహించడం ద్వారా మరియు పరిస్థితి వల్ల వచ్చే మరిన్ని వ్యాధులను నివారించడం. పానీయంలోని యాంటీ ఆక్సిడెంట్లు ఒక వ్యక్తిలో ప్రీ డయాబెటిస్‌ను రివర్స్ చేయడానికి కూడా సహాయపడతాయి. అయితే, పానీయంలో చక్కెర లేదా స్వీటెనర్లు లేవని నిర్ధారించుకోవాలి.



# జిమ్‌కు వెళ్తున్నారా..? ఈ విషయాలు తెలుకొండి

ఆరోగ్యంగా ఉండేందుకు ప్రతీ ఒక్కరు ప్రయత్నిస్తుంటారు. ఇందులో భాగంగానే చాలా మంది ఉదయాన్నే జాగింగ్ , యోగాలు, జిమ్‌లకు వెళ్తున్నారు. డైలీ లైఫ్‌లో ఇది ఒక భాగంగా మారింది. కానీ ముఖ్యంగా సమ్మర్‌లో కొన్ని జాగ్రత్తలు తప్పకుండా పాటించాలి. చాలా మంది యువత ఉదయాన్నే జిమ్‌లకు వెళ్తారు. ఉదయం లేవగానే కొందరు బనానా తిని జిమ్‌కు వెళ్తారు. ఇది ఎంతో ప్రమాదకరం. ఇలా అస్సలు చేయకూడదు. అరటి తొందరగా జీర్ణం కాదు. అందుకు కేవలం పరగడుపున నీళ్లు తాగి జిమ్‌కు వెళ్లాలి. జిమ్‌లో కోచ్ చెప్పినట్లు విధంగా వర్కవుట్ చేయాలి.



కొందరు అతిగా వర్కవుట్లు చేస్తుంటారు. ఇలా చేయడం వల్ల కూడా అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయి. శరీరానికి అవసరమైన పోషకాలు, విటమిన్లు ఉండే ఫుడ్‌ను తీసుకోవాలి. జిమ్ తర్వాత గుడ్లు, బనానాలు తినవచ్చు. కానీ కొందరు ఓవర్ నైట్‌లో మంచి స్ట్రక్చర్ రావాలనుకుంటారు. దీనికోసం మాత్రలను వాడుతారు. ఇలాంటివి వాడటం వల్ల లేని ప్రమాదం కలుగుతుంది. జిమ్‌లలో కోచ్ చెప్పిన విధంగానే ఫుడ్ హ్యాబిట్లు అలవాటు చేసుకోవాలి. స్టేప్ బై స్టేప్ బరువులను పెంచుకుంటూ వర్కవుట్లు చేయాలి. కానీ కొందరు మాత్రం.. ప్రారంభించిన రోజునే భారీగా బరువులు ఎత్తుతుంటారు. దీని వల్ల కండరాలు పట్టేసుకుంటాయి. జిమ్ చేసేటప్పుడు లేదా జాగింగ్ చేసేటప్పుడు మధ్యలో గ్యాప్ ఇవ్వాలి.



గొంతు తడారి పోకుండా కొన్ని నీళ్లను తాగుతుండాలి. ఎక్కువగా బరువులు ఎత్తకుండా చూసుకోవాలి. కొందరికి బీపీ, డయాబెటిక్ సమస్యలు ఎక్కువగా ఉంటాయి. అలాంటి వారు ఎక్కువగా డాక్టర్ల సూచనల మేరకు మాత్రమే జిమ్‌లో వర్కవుట్లు చేయాలి. ముఖ్యంగా జిమ్‌లు, జాగింగ్‌లు చేసే వారు.. పెసర్లు, శనగలు, గుడ్లు, అరటి పండ్లు, పాలు, నాన్ వెజ్ ఎక్కువగా తీసుకోవాలి. రాత్రిపూట బాగా తినాలి. అదే విధంగా జిమ్‌లో గంటలు గంటలు వర్కవుట్స్ చేయకూడదు. ఇలా చేస్తే గుండె జబ్బులు, హెల్త్ ప్రాబ్లమ్స్ వచ్చే సూచనలున్నాయి.

# స్టాక్ మార్కెట్లు జంప్..!

## 1,130 పాయింట్లు లాభపడ్డ సెన్సెక్స్..!



**ముంబై:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం భారీగా లాభపడ్డాయి. చాలారోజుల రోజుల తర్వాత సెన్సెక్స్ వెయ్యిపాయింట్లకుపైగా లాభపడింది. దాంతో సెన్సెక్స్ 75వేల పాయింట్ల ఎగువ ముగియగా.. నిఫ్టీ 23వేల పాయింట్లకు చేరువైంది. ప్రపంచ మార్కెట్లలో సానుకూల పవనాలు, బ్యాంకింగ్ రంగంలో కొనుగోళ్లతో మార్కెట్లు లాభాల్లోకి దూసుకెళ్లాయి. కిత్రం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 74,608.66 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలైంది. ప్రారంభంలోనే సెన్సెక్స్ 400 పాయింట్లకుపైగా లాభాల్లో మొదలైంది. ఆ తర్వాత సూచీలు పెరుగుతూ వచ్చాయి.

ఈ క్రమంలో సెన్సెక్స్ ఇంట్రాడేలో 74,480.15 పాయింట్ల కనిష్ఠానికి చేరిన సెన్సెక్స్.. 75,385.76 పాయింట్ల గరిష్ఠానికి చేరుకుంది. చివరకు 1,131.30 పాయింట్ల లాభంతో 75,301.26 వద్ద స్థిరపడింది. ఇక నిఫ్టీ సైతం 325.55 పాయింట్లు పెరిగి.. 22,834.30 వద్ద ముగిసింది. ట్రేడింగ్‌లో దాదాపు 2,715 షేర్లు లాభపడ్డాయి. 1,153 షేర్లు నష్టపోగా.. మరో 117 షేర్లు మారలేదు. నిఫ్టీలో ఐసీఐసీఐ బ్యాంక్, ఎంఅండ్ఎం, శ్రీరామ్ ఫైనాన్స్, ఎల్అండ్‌టీ, టాటా మోటార్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, భారతీ ఎయిర్‌టెల్, టెక్ మహీంద్రా తదితర షేర్లు నష్టపోయాయి. అన్ని రంగాల సూచీలు ఆటో, క్యాపిటల్ గూడ్స్, కన్స్యూమర్ డ్యూరబుల్స్, మెటల్, పవర్, రియాల్టీ, మీడియా ఇండెక్స్ రెండు నుంచి మూడుశాతం వరకు పెరిగాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు ఒక్కొక్కటి రెండుశాతానికిపైగా పెరిగాయి.

# కోతల సీజన్ మళ్లీ వచ్చేసింది..

## అమెజాన్‌లో మళ్లీ 14 వేల మంది ఇంటికే..!




**న్యూఢిల్లీ:** ప్రముఖ ఈ-కామర్స్ సంస్థ అమెజాన్.. ఉద్యోగులపై వేటు వేసేందుకు సిద్ధమైంది. ఖర్చులను ఆదా చేయడంతో పాటు ఉద్యోగుల సంఖ్యను తగ్గించే క్రమంలో ఈ లే-ఆఫ్స్ ఉంటాయని తెలుస్తోంది. 2025లో సుమారు 14 వేల మంది ఉద్యోగులకు లే-ఆఫ్స్ ఇవ్వనుందట అమెజాన్. అంటే.. సంస్థలోని 13 శాతం ఉద్యోగులను తొలగించనుంది. ఈ ఏడాది ప్రముఖ టెక్ దిగ్గజ సంస్థలన్నీ కూడా ఏఐ సవాళ్లను ఎదుర్కుంటున్నాయి. అలాగే లాభాలను గరిష్టీకరణపై కూడా దృష్టి పెట్టడంతో.. చాలామంది ఉద్యోగులకు లే-ఆఫ్స్ ఇచ్చి పంపిస్తున్నాయ్.

జాతీయ మీడియా కథనం ప్రకారం.. లేఆఫ్స్‌తో అమెజాన్‌కు ప్రతీ ఏటా 2.1 బిలియన్ డాలర్ల నుంచి 3.6 బిలియన్ డాలర్ల వరకు ఆదా అవుతుందని సమాచారం. ఈ ఏడాది తొలి క్వార్టర్‌లో అమెజాన్ లేఆఫ్స్ ప్రకటన చేయనుందట. 1,05,770 మంది ఉద్యోగుల సంఖ్యను.. ఈ లేఆఫ్స్ 91,936కి తగ్గించనుంది. సంస్థ సామర్థ్యాన్ని పెంచడానికి, డెసిషన్ మేకింగ్‌ను మరింత సులభతరం చేయడానికే ఈ లేఆఫ్స్ అని అమెజాన్ సీఈఓ ఆండీ జాస్సీ తెలిపారు. 2025 మొదటి త్రైమాసికంలో మేనేజర్లకు వ్యక్తిగత సహకారాన్ని 15 శాతం మేరకు పెంచేలా ప్రణాళికలను సిద్ధం చేస్తున్నామన్నారు. కంపెనీ బ్యూరోక్రసీని తగ్గించడానికి, కార్యకలాపాలను వేగవంతం చేయడానికి ఈ లేఆఫ్స్ సహాయపడతాయని అమెజాన్ సీఈఓ అన్నారు. ఈ ఏడాదిలో దాదాపు 13,843 మంది అమెజాన్ ఉద్యోగులపై వేటు పడే అవకాశం ఉందని మోర్గాన్ స్టాన్లీ ఓ నివేదిక ఇచ్చింది. ఈ నిర్ణయంతో కంపెనీ గణనీయంగా ఖర్చులను తగ్గించుకుని.. డబ్బును ఆదా చేయగలదని పేర్కొంది. ఈ లేఆఫ్స్‌తో అమెజాన్‌కు ఎక్కువగానే లాభాలు చేకూరుతాయని.. వేతనాల సమీక్ష, డైరెక్ట్ రిపోర్ట్స్ పెరగడం, సీనియర్ రోల్స్ నియామకాన్ని పరిమితం చేయడం లాంటివి ఈ లిస్టులో ఉన్నాయి. కాగా, కోవిడ్ మహమ్మారి సమయంలో తమ పరిధిని పెంచుకునే దిశగా అమెజాన్ అనేక మంది కొత్త ఉద్యోగులను నియమించుకుంది. 2019లో, ఈ-కామర్స్ దిగ్గజం 7,98,000 మంది ఉద్యోగులను నియమించుకుంది. 2021 చివరి నాటికి, ఈ సంఖ్య 1.6 మిలియన్లకు పెరిగింది. అయితే ఆ తర్వాత అమెజాన్ లేఆఫ్స్ ప్రారంభించింది. 2022-2023 మధ్య, అమెజాన్ కంపెనీ 27,000 ఉద్యోగాలను తొలగించింది.

# హైదరాబాద్ నుంచే యాపిల్ ఎయిర్‌పాడ్స్ ఎగుమతులు..

## కీలక ప్రకటన వచ్చేసిందోచ్..!

**న్యూఢిల్లీ:** ఏప్రిల్ నుంచి హైదరాబాద్‌లోని ఫాక్స్‌కాన్ ప్లాంట్‌లో ఎగుమతుల కోసం ఎయిర్‌పాడ్‌ల ఉత్పత్తిని ప్రారంభించాలని యాపిల్ యోచిస్తున్నట్లు నిపునులు చెబుతున్నారు. ఐఫోన్‌ల తర్వాత ఆపిల్ భారతదేశంలో ఉత్పత్తిని ప్రారంభించే రెండో ఉత్పత్తిగా ఎయిర్‌పాడ్‌లు ఉండనున్నాయి. భారతదేశంలో ఫాక్స్‌కాన్ హైదరాబాద్ కేంద్రంలో ఎయిర్‌పాడ్‌ల ఉత్పత్తి ప్రారంభం కానుంది. ఇది ఏప్రిల్ నుంచి ప్రారంభమవుతుందని, కానీ ప్రస్తుతానికి ఇది ఎగుమతులకు మాత్రమేనని యాపిల్ పరిశ్రమల వర్గాలు చెబుతున్నారు. ఆగస్టు 2023లో ఫ్యాక్టరీని స్థాపించడానికి ఫాక్స్‌కాన్ 400 మిలియన్ డాలర్లు అంటే దాదాపు రూ.3,500 కోట్లు ఆమోదించింది.



ప్రపంచవ్యాప్తంగా టీడబ్ల్యూఎస్ (నిజమైన వైర్‌లెస్ పరికరం) విభాగంలో ఆపిల్ అగ్రగామిగా ఉంది. 2024లో ఈ కంపెనీ 23.1 శాతం మార్కెట్ వాటాను కలిగి ఉంది. ఇది యాపిల్ సమీప పోటీదారు శామ్‌సంగ్ కంటే దాదాపు మూడు రెట్లు ఎక్కువ. వివధ పరిశోధన సంస్థల అంచనా ప్రకారం ఇది దాదాపు 8.5 శాతంగా ఉంటుంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన పరస్పర సుంకాల తర్వాత ముఖ్యంగా కంపెనీ అమెరికాలో తయారీ యూనిట్లలో రాబోయే నాలుగు సంవత్సరాల్లో 500 బిలియన్ల డాలర్ల పెట్టుబడిని ప్రకటించిన తర్వాత ఆపిల్ దేశంలో ఉత్పత్తిని తగ్గించవచ్చనే ఊహాగానాల మధ్య భారతదేశంలో ఎయిర్‌పాడ్‌ల ఉత్పత్తి ప్రకటన ప్రాముఖ్యతను సంతరించుకుంది. ఇండియా సెల్యులార్ అండ్ ఎలక్ట్రానిక్స్ అసోసియేషన్ పంచుకున్న డేటా ప్రకారం భారతదేశం హియరబుల్స్, ధరించగలిగే వస్తువులపై 20 శాతం దిగుమతి సుంకాన్ని విధిస్తుంది. అయితే వీటిపై యూఎస్‌లో ఎలాంటి సుంకం విధించరు.

స్మార్ట్‌ఫోన్‌లు, హియరబుల్స్, ధరించగలిగే వస్తువులపై దిగుమతి సుంకాన్ని యూఎస్ నుంచి దిగుమతులపై మాఫీ చేస్తే భారతదేశం లాభపడుతుందని ఐసీఈఏ ప్రతిపాదించింది. ఏప్రిల్ 2 నుంచి భారతదేశంతో సహా అనేక దేశాలపై పరస్పర సుంకాన్ని విధించాలని ట్రంప్ ప్రభుత్వం ప్రతిపాదించింది . అయితే ఈ వార్తల నేపథ్యంలో కొంత మంది నిపుణులు యాపిల్, ఫాక్స్‌కాన్‌లకు పంపిన మెయిల్స్‌కు కంపెనీ అధికారికంగా స్పందించలేదు.



## రేపు ఐపీఎల్ జట్ల కెప్టెన్లతో

# బోర్డు సమావేశం

**ముంబై:** ఐపీఎల్ వారంలోకి వచ్చేశాం. ఈనెల 22 నుంచి మెగాటోర్నీ ప్రారంభం కాబోతోంది. కోల్ కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా కోల్ కతా నైట్ రైడర్స్, రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్ల మధ్య మ్యాచ్ తో ఐపీఎల్ 2025 అధికారికంగా ప్రారంభం కాబోతోంది. అయితే అంతకన్నా ముందే ఈనెల 20న అన్ని జట్ల కెప్టెన్లతో సమావేశాన్ని బీసీసీఐ ఏర్పాటు చేయనుంది. ఈ సమావేశం బోర్డు హెడ్ క్వార్టర్ అయిన ముంబైలో జరుగుతుంది. క్రికెట్ సెంటర్లో నాలుగు గంటల పాటు ఈ కార్యక్రమం జరుగుతుంది. తొలి గంటలో ఈ సీజన్ లోని మార్పులు గురించి, ఆ తర్వాత స్పాన్సర్లకు సంబంధించిన కార్యక్రమాలు, ఆ తర్వాత కెప్టెన్లతో ఫొటో షూట్ నిర్వహించనున్నారు. ఇక ఈ టోర్నీలో ఇప్పటికే అన్ని జట్ల కెప్టెన్ల ప్రకటన కూడా పూర్తయ్యింది. చెన్న సూపర్ కింగ్స్ ( కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్), రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (రజత్ పాటిదార్), సన్ రైజర్స్ హైదరాబాద్ (పాట్ కమిన్స్), ముంబై ఇండియన్స్ (హార్దిక్ పాండ్యా), గుజరాత్ టైటాన్స్ (శుభమాన్ గిల్), కోల్ కతా నైట్ రైడర్స్ (అజింక్య రహానే), లక్నో సూపర్ జెయింట్స్ (రిషభ్ పంత్), ఢిల్లీ క్యాపిటల్స్ (అక్షర్ పటేల్), రాజస్థాన్ రాయల్స్ (సంజూ శాంసన్), పంజాబ్ కింగ్స్ (కెప్టెన్ శ్రేయస్ అయ్యర్) ఐపీఎల్ 2025లో పాల్గొంటున్నాయి. ఐపీఎల్ షెడ్యూల్ గతంలోనే ప్రకటించారు. ఈసారి 74 మ్యాచ్ లను ఆడనున్నారు. అందులో 12 డబుల్ హెడర్లు అంటే ఒకేరోజు రెండు మ్యాచ్ లు ఉండనున్నాయి. తొలి డబుల్ హెడర్ ఆది వారం జరుగుతుంది. తొలి మ్యాచ్ లో సన్ రైజర్స్, రాజస్థాన్ మధ్య మ.3.30 గం.లకు మ్యాచ్ జరుగుతుంది. ఆ తర్వాత సా.7.30 గం.లకు చెన్నైతో ముంబై తలపడనుంది. ఆ తర్వాత వైజాగ్ లో ఢిల్లీ క్యాపిటల్స్ తో లక్నో సూపర్ జెయింట్స్ , మార్చి 25న అహ్మదాబాద్ లో గుజరాత్ తో పంజాబ్ ఆడనుంది. లీగ్ దశ ముగిశాక, ఫైనల్ కి వెళ్లే జట్లను నిర్ణయించే క్వాలిఫయర్-1, ఎలిమినేటర్ మ్యాచ్ లను ఈసారి హైదరాబాద్ లోని ఉప్పల్ రాజీవ్ గాంధీ మైదానంలో నిర్వహిస్తున్నారు. మే20న క్వాలిఫయర్-1, తర్వాతిరోజు ఎలిమినేటర్ మ్యాచ్ లను నిర్వహిస్తారు. 23న కోల్ కతాలో క్వాలిఫయర్ -2ను నిర్వహిస్తారు. మే25న కోల్ కతాలోని ఈడెన్ గార్డెన్స్ లో ఫైనల్ మ్యాచ్ నిర్వహించున్నారు. చెన్నై, ముంబై చెరో ఐదు ట్రోఫీలతో లీగ్ లో అత్యంత విజయవంతమైన జట్లుగా నిలిచాయి. గతేడాది కప్పును కోల్ కతా నైట్ రైడర్స్ గెలుపొందింది. ఫైనల్లో సన్ రైజర్స్ ను ఓడించి మూడోసారి టైటిల్ ను కైవసం చేసుకుంది. ఇక 2016లో చివరిసారి కప్పు గెలిచిన సన్ రైజర్స్ హైదరాబాద్.. 2018, 2024లో రెండుసార్లు తుదిమెట్టుపై బోల్తా పడింది. దీంతో ఈసారి ఎలాగైనా కప్పు సాధించాలని పట్టుదలగా ఉంది.

# ధోనీ చాలా ఫిట్‌గా కనిపిస్తున్నాడు

### బౌలర్లందరిపై ఆధిపత్యం చెలాయిస్తున్నాడు

### ధోని కంటే గొప్పోడిని నేను చూడలేదు

### ధోనీపై హర్భజన్ ప్రశంసల వర్షం



**న్యూఢిల్లీ:** టీమ్‌ఇండియా మాజీ కెప్టెన్ మహేంద్రసింగ్ ధోనీ అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పినా ఐపీఎల్‌లో మాత్రం కొనసాగుతున్నాడు. 43 ఏళ్ల వయసులోనూ అద్భుతమైన ఫిట్‌నెస్‌తో ఐపీఎల్‌లో ఫ్యాన్స్‌ను అలరిస్తున్నాడు. మరికొద్ది రోజుల్లో ప్రారంభం కానున్న ఐపీఎల్ 2025 సీజన్ కోసం మహీ ఫిబ్రవరిలోనే చెన్నైకి చేరుకొని రెగ్యులర్‌గా ప్రాక్టీస్ చేస్తున్నాడు. అయితే ఇటీవలే టీమ్‌ఇండియా మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్, ధోనీ ఓ వివాహ వేడుకలో కలుసుకున్నారు. ఈ క్రమంలో ధోనీతో జరిగిన సంభాషణ గురించి భజ్జీ తెలిపాడు. తాను ఇటీవలే ధోనీని ఓ ఫ్రెండ్ కుమార్తె వివాహ వేడుకలో కలిశానని హర్భజన్ సింగ్ వెల్లడించాడు. అప్పుడు ధోనీ చాలా ఫిట్‌గా, దృఢంగా కనిపించాడని చెప్పాడు. "ఈ వయసులో ఏం చేస్తున్నావు (ఫిట్‌నెస్‌ను ఉద్దేశించి), కష్టమే కదా' అని అన్నాను. 'అవును ఈ ఫిట్‌నెస్‌ను కాపాడుకోవడం కష్టమే. కానీ, నేను చేయాలనుకుంటున్నది ఇదే. నేను దానిలో ఆనందాన్ని పొందుతాను. ఫిట్‌గా ఉంటూ ఆటను కొనసాగించాలనుకుంటున్నా" అని ధోనీ బదులిచ్చినట్లు హర్భజన్ సింగ్ చెప్పాడు.ఏడాది పొడవునా ఎలాంటి క్రికెట్ ఆడకుండా ఫిట్‌నెస్‌ను కాపాడుకోవడం అనేది చాలా కష్టమేనని భజ్జీ వ్యాఖ్యానించాడు. కానీ, అది ఎలా సాధ్యమో ధోనీ చేసి చూపిస్తున్నాడని కొనియాడాడు. ధోనీ ఇతరుల కంటే మెరుగ్గా ఏదో చేస్తున్నాడని, నామమాత్రంగా జట్టులో కొనసాగడం లేదన్నాడు. తన బ్యాటింగ్‌తో ధోనీ బౌలర్లందరిపై ఆధిపత్యం చెలాయిస్తున్నాడని పేర్కొన్నాడు. "ఒకట్రెండు నెలలుగా ధోనీ ప్రాక్టీస్ చేస్తున్నాడు. ఎన్ని ఎక్కువ బంతులు ఆడితే ఆ స్థాయిలో సిక్సర్లు వస్తాయి. ధోనీ చెన్నైలో ప్రతిరోజూ 2-3 గంటలు బ్యాటింగ్ ప్రాక్టీస్ చేస్తున్నాడు. ఇంత వయసులో కూడా గ్రౌండ్‌కి మొదటగా వచ్చి అందరికంటే ఆఖరిగా వెళ్లే వ్యక్తి ప్లేయర్ దోనీనే. అదే ధోనీకి, ఇతర క్రికెటర్లకు ఉన్న తేడా. వికెట్ కీపింగ్‌లోనూ ధోనీని మించినవారిని నేను చూడలేదు. " అని ధోనీపై హర్భజన్ ప్రశంసలు కురిపించాడు.కాగా, ఐపీఎల్ 18వ ఎడిషన్ మార్చి 22 నుంచి ప్రారంభం కానుంది. ఇప్పటికే అన్ని ఐపీఎల్ ఫ్రాంచైజీలు ప్రాక్టీస్ ను ముమ్మరంగా చేశాయి. ఈ సీజన్‌లో సీఎస్కే తన తొలి మ్యాచ్ ముంబయి ఇండియన్స్‌తో తరపడనుంది. మార్చి 23న చెపాక్‌లో ఈ మ్యాచ్ జరగనుంది.

# పృథ్వీ షాకు చాలా కష్టకాలం నడుస్తోంది

### షా చాలా అండర్ రేటెడ్ క్రికెటర్

### శశాంక్ సింగ్ కీలక వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ:** భారత క్రికెట్ లో పృథ్వీ షాది ప్రత్యేకమైన ప్రస్థానం అనడంలో సందేహం లేదు. మరో సచిన్ టెండూల్కర్ అనుకున్న వ్యక్తి ఇప్పుడు అనామకంగా మిగిలాడు. ఎంతవేగంగా అంతర్జాతీయ యవనికలో అడుగు పెట్టాడో అంతే వేగంగా తెరమరుగైయ్యాడు. భారత్ తరపున ఐదు టెస్టులు, ఆరు వన్డేలు, ఒక టీ20 ఆడిన షా.. ఆ తర్వాత జాతీయ జట్టు కాదు కదా.. కనీసం డొమెస్టిక్ లెవల్లో కూడా సత్తా చాట లేక పోయాడు. తాజాగా అతని గురించి షా మిత్రుడు, ఐపీఎల్ సంచలనం శశాంక్ సింగ్ వ్యాఖ్యానించాడు. తనకు 13 ఏళ్ల వయసున్నపటి నుంచి షా తనకు తెలుసని, కొన్ని కారణాల వల్ల అతని డౌన్ ఫాల్ స్టార్ట్ అయిందని వ్యాఖ్యానించాడు. నిజానికి షాకు ఇప్పుడు చాలా కష్టకాలం నడుస్తోంది. ఐపీఎల్ 2025లో అన్ సోల్డ్ గా మిగిలిన షా.. విజయ్ హజారేట్రోఫీ, రంజీ ట్రోఫీలలో ముంబై జట్టు నుంచి కూడా ఉద్వాసనకు గురయ్యాడు. తాజాగా రూట్ మొబైల్ కప్పులో తను బరిలోకి దిగాడు. షా చాలా అండర్ రేటెడ్ క్రికెటర్ అని, తను సత్తా చాటడం భారత క్రికెట్ కు ముఖ్యమని శశాంక్ అభివర్ణించాడు. యశస్వి జైస్వాల్, శుభమాన్ గిల్ స్థాయిలో తను ఓపెనర్ గా ఎదిగేవాడని, అయితే కొన్ని కారణాల వల్ల తన డౌన్ ఫాల్ ప్రారంభమైందని పేర్కొన్నాడు. ఇప్పటికైనా కొన్ని మార్పులు చేస్తే, తను తిరిగి గాడిలో పడతాడని పేర్కొన్నాడు. పది గంటలకే పడుకోవడం, స్ట్రిక్టు డైట్ పాటించడం, మరికొన్ని మార్పులు చేసుకోవడం ద్వారా తను బౌన్స్ బ్యాక్ కాగలడని ఆశాభావం వ్యక్తం చేశాడు. ఈ మార్పులతో తనకు ఎదురే ఉండబోదని వ్యాఖ్యానించాడు. నిజానికి గత సీజన్ శశాంక్ సింగ్ కెరీర్ కు టర్నింగ్ పాయింట్ అనడంలో ఎలాంటి సందేహం లేదు. వేలంలో అనూహ్యంగా శశాంక్ ను కొనుగోలు చేసిన పంజాబ్ కింగ్స్ కు లక్కు కలిసొచ్చింది. ఈ సీజన్లో 165 స్ట్రైక్ రేట్ తో 354 పరుగులు సాధంచాడు. ఎన్నో మ్యాచ్ ల్లో కీలక ఇన్నింగ్స్ తో ఆకట్టుకున్నాడు. పంజాబ్ తో పాటు మిగతా క్రికెట్ ప్రేమికుల మనసు దోచాడు. దీంతో అతనిపై ఫ్రాంచైజీ ఎనలేని విశ్వాసాన్ని వ్యక్తం చేసింది. పంజాబ్ తరపు మొట్టమొదటి రిటెన్షన్ గా శశాంక్ నే ఎంచుకోవడం విశేషం. 5.5 కోట్ల రూపాయలతో తనను రిటైన్ చేసుకుంది. తను అన్ క్యాప్డ్ ప్లేయర్ కాబట్టి, ఆ ధర పలికింది. భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించి క్యాప్డ్ ప్లేయర్ కేటగిరీలో ఉన్నట్లయితే తనకు భారీ ధర పలికేదని విశ్లేషకులు భావిస్తున్నారు.

# ఐపీఎల్ మ్యాచ్ వీక్షకులకు బంపర్ బొనాంజా

### వీక్షకులకు ఉచిత మెట్రో రైలు రవాణా

### చెన్నై మెట్రో శాఖ కీలక నిర్ణయం




**చెన్నై:** క్రికెట్ ప్రపంచంలో ఉర్రూతలూగించే ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) ప్రారంభానికి సిద్ధమైంది. కొన్ని గంటల్లో ఈ మహా క్రీడా సంగ్రామం ప్రారంభం కానుండగా.. మ్యాచ్ వీక్షించే అభిమానులకు బంపర్ బొనాంజా తగిలింది. క్రికెట్ ప్రియులు అతికష్టంగా సంపాదించిన ఐపీఎల్ మ్యాచ్‌కు సంబంధించి చెన్నై మెట్రో శాఖ బంపర్ ఆఫర్ ప్రకటించింది. మ్యాచ్ చూసే ప్రజలందరికీ ఉచిత మెట్రో రైలు రవాణా కల్పిస్తున్నట్లు శుభవార్త వెల్లడించింది. క్రికెట్ మ్యాచ్‌లు చూసే ప్రతి ప్రేక్షకుడికి ఉచితంగా మెట్రో రైలు రవాణా కల్పిస్తున్నట్లు ఆ సంస్థ తెలిపింది. ఆ వివరాలు ఇలా ఉన్నాయి.తమిళనాడు తరపున ఐపీఎల్‌లో చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్‌కే) ప్రాతినిధ్యం వహిస్తున్న విషయం తెలిసిందే. విజిల్ పోడు అంటూ ఎల్లో ఆర్మీ ఐపీఎల్‌లో రచ్చ చేస్తోంది. ఎల్లో ఆర్మీకి తమిళనాడు వ్యాప్తంగానే కాకుండా దేశవ్యాప్తంగా అభిమానులు ఉన్నారు. మరి అలాంటి చెన్నై సూపర్ కింగ్స్ తమపై ఆదరభిమానులు చూపిస్తున్న ప్రేక్షకులకు అదిరిపోయే కానుక అందించింది. మ్యాచ్‌లకు వచ్చే ప్రతి ప్రేక్షకుడికి ఉచిత మెట్రో రైలు కల్పిస్తున్నట్లు ప్రకటించారు. ఐపీఎల్ సీజన్‌లో ప్రయాణికులందరికీ చెన్నైలో ఉచిత ప్రయాణాన్ని కల్పిస్తూ మెట్రో సంస్థ ప్రకటించింది. క్రికెట్ మ్యాచ్‌లు చూసే ప్రతి వీక్షకుడికి చెన్నై సూపర్ కింగ్స్‌తో చెన్నై మెట్రో రైల్ లిమిటెడ్ ఒప్పందం కుదుర్చుకుంది. ఐపీఎల్‌లో జరిగే ప్రతి మ్యాచ్ కు వెళ్లే ప్రేక్షకుడికి ఉచిత ప్రయాణం అందించనున్నట్లు ఒప్పందం కుదుర్చుకున్నారు. మెట్రో స్టేషన్ నుంచి గవర్నర్‌మెంట్ ఎస్టేట్ వరకూ రాను పోను మెట్రో రైలు సేవలు క్రికెట్ వీక్షకులు ఉచితంగా వినియోగించుకోవచ్చు.ఉచిత ప్రయాణ సదుపాయానికి సంబంధించిన కొన్ని నిబంధనలు విడుదల చేసింది. మ్యాచ్‌లు ఉన్న రోజులు మాత్రమే ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నారు. మెట్రో రైలు సేవలు వినియోగించుకోవచ్చని అధికారులు తెలిపారు. మ్యాచ్ జరిగిన రోజు అర్ధరాత్రి ఒంటి గంట వరకూ మెట్రో సేవలు అందుబాటులో ఉండనున్నాయి. ప్రయాణికుల డిమాండ్‌ను బట్టి మెట్రో రైలు సేవల వేళలను చెన్నై మెట్రో సంస్థ ప్రకటించనుంది.

# అత్యధికంగా పన్ను చెల్లించిన బిగ్‌బీ



**టాకీస్:** బాలీవుడ్ స్టార్ అమితాబ్ బచ్చన్ కొత్త రికార్డు క్రియేట్ చేశాడు. అత్యధిక పన్ను చెల్లిస్తున్న సెలబ్రిటీగా చరిత్రకెక్కాడు. 2024-2025 సంవత్సరానికి బిగ్ బీ అమితాబ్.. సుమారు 120 కోట్ల ఆదాయ పన్ను చెల్లించారు. పన్ను చెల్లింపుల్లో ఆయన షారూక్ ఖాన్, విజయ్‌లను దాటేశారు. గత ఏడాది షారూక్ ఖాన్ 92 కోట్ల ట్యాక్స్ చెల్లించారు. అయితే ఇప్పుడు ఆ రికార్డును బాలీవుడ్ నటుడు అమితాబ్ చెరిపేశారు. 82 ఏళ్ల ఆ స్టార్ నటుడు 2024-25 సంవత్సరానికి 120 కోట్ల పన్ను కట్టారు. కల్కి 2898 ఏడీ, వెట్టియాన్ చిత్రాల్లో అమితాబ్ నటనపై ప్రశంసలు కురిశాయి. బ్రాండ్ ఎండోర్స్‌మెంట్లతోనూ బిగ్ బీ ఆర్జన రెట్టింపు అయ్యింది. కౌన్ బనేగా కరోడ్‌పతి సీజన్ 16 ద్వారా కూడా ఆయన ఆదాయం పెరిగింది. రియల్ ఎస్టేట్ వ్యాపారం ద్వార కూడా అమితాబ్ తన ఆదాయాన్ని పెంచుకున్నది. చిత్రాలు, టాప్ బ్రాండ్లకు ప్రమోటర్‌గా అమితాబ్ అత్యధిక స్థాయిలో ఆర్జిస్తున్నారు. అయితే 2024-25 సంవత్సరానికి ఆయన సుమారు 350 కోట్లు ఆర్జించినట్లు రికార్డులు చెబుతున్నాయి. ఫిల్మ్ ఇండస్ట్రీకి చెందిన వ్యక్తుల్లో అత్యధికంగా ఆర్జిస్తున్న ఆర్టిస్టుగా అమితాబ్ నిలిచారు. పన్ను చెల్లింపుల్లో దేశ ప్రజలకు అమితాబ్ రోల్‌మోడల్‌గా ఉంటాడని ఓ వ్యక్తి తెలిపారు. సెక్షన్ 84, కల్కి 2898 ఏడీ సీక్వెల్‌లో కూడా అమితాబ్ నటిస్తున్నాడు.

# మహేష్‌బాబు సినిమాలో ప్రియాంకచోప్రా క్యారెక్టర్ లీక్..?

**టాకీస్:** దర్శకధీరుడు రాజమౌళి, మహేష్ బాబు కాంబోలో ప్రస్తుతం ఎస్ఎస్ఎంబీ29 అనే చిత్రం స్లో అండ్ స్టడీగా చిత్రీకరణ జరుపుకుంటుంది. ఒడిశాలో ఈ మూవీ షూటింగ్ జరుపుకుంటున్నట్టు తెలుస్తుండగా, అక్కడ షూట్ ప్రారంభించిన మొదటి రోజే ఓ వీడియో లీక్ అయింది. జక్కన్న తీసిన సీన్స్ అన్ని లీక్ కావడంతో ఆయన షూటింగ్‌లో ఇప్పుడు చాలా స్ట్రిక్ట్ యాక్షన్ అమలు చేస్తున్నట్టు తెలుస్తుంది. అయితే తాజాగా ఈ చిత్రానికి సంబంధించి ఓ వార్త నెట్టింట హల్‌చల్ చేస్తుంది. ఇందులో ప్రియాంక చోప్రా ముఖ్య పాత్ర పోషిస్తుండగా, ఆమెని నెగెటివ్‌గా జక్కన్న చూపించబోతున్నట్టు సమాచారం. ఇక ఈ సినిమాలో హీరోయిన్ ఎవరనేది ఇంకా అధికారిక ప్రకటన రాని నేపథ్యంలో ఇప్పుడు ఈ వార్త సోషల్ మీడియాని షేక్ చేస్తుంది. రాజమౌళి సినిమా అంటే ట్విస్ట్‌లు మామూలుగా ఉండవు. ఏది చేసిన కూడా అది సంచలనమే అవుతుంది. ప్రస్తుతం నెట్టింట చక్కర్లు కొడుతున్న ఈ వార్తలలో నిజమెంత ఉందనేది తెలియాల్సి ఉంది. ఇక రాజమౌళి తన సినిమా షూటింగ్ జరుగుతున్నప్పుడు కేవలం నటన, టెక్నికల్ అంశాల్లోనే కాకుండా సెట్ లో క్రమశిక్షణ మరియు పర్యావరణంపై కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటారనే విషయం మనకు తెలిసిందే. ఇది మరో సారి వెల్లడైంది. మహేష్ తో షూటింగ్ చేస్తున్న ఆ లోకేషన్ లో ప్లాస్టిక్ వాడకాన్ని




పూర్తిగా నిషేదించారు. కఠిన నిబంధనలతో షూటింగ్ ఈ మూవీ సెట్ లో రాజమౌళి అమలు చేస్తున్నట్లు తెలుస్తుంది. హీరో మహేష్ బాబుకు ఇద్దరూ ప్రియాంక చోప్రా కు ఇద్దరు అసిస్టెంట్లకు మాత్రమే లోకేషన్లో పర్మిషన్ ఇవ్వగ మిగతా ఆర్టిస్టులకు ఒక్కొక్కరికి ఒక అసిస్టెంట్ మాత్రమే అనుమతిచ్చారట జక్కన్న. నిజానికి ప్రియాంక చోప్రా కు మేకప్ మరియు వ్యక్తిగత సహాయకులగా దాదాపు 13 మంది ఉంటారు కానీ ఈ సెట్లో కేవలం ఇద్దరికీ మాత్రమే అనుమతి ఇవ్వడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ ఒడిశా లోని కోరాపూట్ జిల్లాలో జరుగుతుంది.

# వరుస సినిమాలతో స్పీడ్‌పెంచిన రితికాసింగ్




టాకీస్: చిన్నప్పటి నుంచి కిక్ బాక్సింగ్ లో శిక్షణ తీసుకున్న రితికా సింగ్ బాక్సింగ్ నేపథ్య కథతో తీసిన 'సాలా ఖదూస్' మూవీతో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చింది. ఈ మూవీ బ్లాక్ బస్టర్ గా నిలిచింది. ఇదే సినిమా తమిళంలో ఇరుడి సుట్రు పేరుతో రీమేక్ అయ్యింది. ఇది కూడా మంచి విజయం సాధించింది. విక్టరీ వెంకటేశ్ నటించిన గురు సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది హీరోయిన్ రితికా సింగ్. ఈ మూవీ తర్వాత అంతగా ఆఫర్స్ రాలేదు.. తెలుగులో పెద్దగా కనిపించక పోయినా తమిళ్ లో సినిమాలు చేస్తుంది. చిన్నప్పటి నుంచి కిక్ బాక్సింగ్ లో శిక్షణ తీసుకున్న రితికా సింగ్ బాక్సింగ్ నేపథ్య కథతో తీసిన 'సాలా ఖదూస్' మూవీతో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చింది. ఈ మూవీ బ్లాక్ బస్టర్ గా నిలిచింది. ఇదే సినిమా తమిళంలో ఇరుడి సుట్రు పేరుతో రీమేక్ అయ్యింది. ఇది కూడా మంచి విజయం సాధించింది. ఇప్పుడు తెలుగుతోపాటు తమిళం, మలయాళం చిత్రాల్లో నటిస్తూ తనకంటూ ఓ గుర్తింపు సంపాదించుకుంటుంది. గురు సినిమా తర్వాత తర్వాత విజయ్ సేతుపతితో కలిసి ఆండవన్ కట్టలై, అలాగే రాఘవ లారెన్స్ సరసన శివలింగ సినిమాల్లో నటించింది రితిక. ఈ రెండు చిత్రాలు కూడా హిట్ గా నిలిచాయి. గురు తర్వాత నేరుగా మరే తెలుగు సినిమాలోనూ నటించలేదు రితిక. కేవలం నీవెవ్వరో అనే సినిమాలో కనిపించింది. ఇక ఈ ముద్దుగుమ్మ చివరిగా రజనీకాంత్ వెట్టయాన్ సినిమాలో నటించింది. వెట్టయాన్ చిత్రంలో కీలకపాత్ర పోషించింది. ఇందులో పవర్ ఫుల్ పోలీసాఫీసర్ గా ఆకట్టుకుందీ అందాల తార. సినిమాల సంగతి పక్కన పెడితే.. రితిక సోషల్ మీడియలో ఫుల్ యాక్టివ్ గా ఉంటుంది. ఈ ముద్దుగుమ్మ చేసే వర్కౌట్లకు అభిమానులు, నెటిజన్లు ఆశ్చర్యపోతుంటారు. అలాగే కొన్ని క్రేజీ ఫోటోలను కూడా సోషల్ మీడియాలో పంచుకుంటూ ఉంటుంది ఈ వయ్యారి భామ. తాజాగా రితిక షేర్ చేసిన ఫోటోలు నెట్టింట వైరల్ గా మారాయి.

# షారుఖ్‌ఖాన్‌తో సుకుమార్ సినిమా?



**టాకీస్:** పుష్ప ది రూల్ సినిమాతో నేషన్ వైడ్ బ్లాక్ బస్టర్ అందుకున్నాడు దర్శకుడు సుకుమార్. అయితే ఈ ప్రాజెక్ట్ అనంతరం సుకుమార్ ఎవరితో సినిమా చేయబోతున్నాడా అని మూవీ లవర్స్ ఆసక్తికరంగా ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే. టాలీవుడ్ సినీ వర్గాల ప్రకారం సుకుమార్ తన నెక్స్ట్ ప్రాజెక్ట్ రామ్ చరణ్‌తో '17' చేస్తాడని అంటుండగా.. మరోవైపు 'పుష్ప 3' కథ రాసే పనిలో ఉన్నడని టాక్ వినిపిస్తుంది. ఇదిలావుంటే.. ఈ రెండు కాకుండా మరో క్రేజీ పాన్ ఇండియా కాంబో తెరమీదకు వచ్చింది. బాలీవుడ్ సూపర్‌స్టార్ షారుఖ్ ఖాన్, దర్శకుడు సుకుమార్ కలిసి ఒక ప్రాజెక్ట్ చేయబోతున్నారని ప్రస్తుతం వార్తలు వైరల్ అవుతున్నాయి. వీరిద్దరు కలిసి ఒక పాన్ ఇండియా ప్రాజెక్ట్ కోసం చేతులు కలపబోతున్నట్లు సోషల్ మీడియాలో టాక్ వినిపిస్తుంది. ఒకవేళ ఇదే నిజమైతే సుకుమార్ పేరు బాలీవుడ్‌లో మారుమోగడం ఖాయం. రూరల్ విలేజ్ బ్యాక్‌డ్రాప్ కథతో ఈ సినిమా రాబోతుండగా.. భారీ బడ్జెట్‌తో ఈ సినిమాను తెరకెక్కించబోతున్నట్లు తెలుస్తుంది. మరోవైపు ఈ సినిమాలో షారుఖ్ ఖాన్‌ను విలన్ పాత్రలో చూపించే ఆలోచనలో సుకుమార్ ఉన్నట్లు సమాచారం. కాగా ఈ ప్రాజెక్ట్‌పై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

# విష్ణుప్రియ, టేస్టీతేజకు నోటీసులు



**టాకీస్:** బెట్టింగ్ యాప్స్ వ్యవహారంలో పంజాగుట్ట పోలీసులు విచారణను వేగవంతం చేశారు. యువత జీవితాలతో చెలగాటం ఆడుతున్న బెట్టింగ్ యాప్స్‌ని ప్రమోటు చేస్తున్న టీవీ నటులు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లు సహా మంది పోలీసులు సోమవారం కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో పోలీసులు యాంకర్, బిగ్‌బాస్ ఫేమ్ విష్ణుప్రియ, యూట్యూబర్, కమెడియన్ టేస్టీ తేజకు పోలీసులు నోటీసులు జారీ చేశారు. మంగళవారం సాయంత్రం 4 గంటలకు విచారణకు రావాలని నోటీసుల్లో ఆదేశించారు. విచారణ తర్వాత మరికొందరికి సైతం విచారణకు రావాలని నోటీసులు ఇచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తున్నది. ఇప్పటికే బెట్టింగ్ యాప్స్‌ని ప్రమోట్ చేసిన ఇతర వ్యక్తులపై సైతం పోలీసులు ప్రత్యేకంగా దృష్టి సారించారు. బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేసిన ఇన్‌ఫ్లుయెన్సర్లు, యూట్యూబర్స్, టీవీ నటుల్లో పలువురిపై కేసులు నమోదైన విషయం తెలిసిందే. యాంకర్లు విష్ణుప్రియ, శ్యామల, హర్షసాయి, ఇమ్రాన్ ఖాన్, టేస్టీ తేజ, కిరణ్ గౌడ్, రీతూ చౌదరి, సుప్రీత, సుధీర్, అజయ్, సన్నీ యాదవ్ పలువురిపై పలు సెక్షన్లతో పాటు యాక్టుల కింద కేసులు నమోదు చేశారు. ఇప్పటికే సేకరించిన యాప్స్ లింక్స్ ఆధారంగా పోలీసులు నోటీసులు జారీ చేస్తున్నట్లు సమాచారం.

# ఎంఎస్ ధోనితో యానిమల్ సినిమా తీసిన సందీప్‌రెడ్డి?

**టాకీస్:** ఇండియన్ స్టార్ క్రికెటర్ ఎంఎస్ ధోని యానిమల్ సినిమాలో నటించాడు. ధోని ఏంటి యానిమల్ సినిమా ఏంటి అనుకుంటున్నారా విషయం ఉందండి. ప్రముఖ ఎలక్ట్రిక్ సైకిల్ బ్రాండ్ ఈమోటోరాడ్. తన కంపెనీ బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంఎస్ ధోనిని నియమించుకున్న విషయం తెలిసిందే. ఎలక్ట్రిక్ సైకిల్ బ్రాండ్ ప్రమోషన్స్‌లో భాగంగా తాజాగా ధోనీతో కలిసి ఒక యాడ్‌ను విడుదల చేసింది ఈ కంపెనీ. ఇందులో యానిమల్ సినిమాలో ఎంఎస్ ధోని నటిస్తే ఎలా ఉంటుందో అచ్చుగుద్దినట్లు ఫన్నీగా దింపారు దర్శకుడు సందీప్ రెడ్డి. ఎంఎస్ ధోని యానిమల్ సినిమాలో రణ్‌విజయ్ సింగ్(యానిమల్ చిత్రంలో రణ్‌బీర్ కపూర్ పాత్ర పేరు)లా కనిపించడం.. ఇంటర్వెల్‌కి ముందు బ్లూ కోట్ లో బ్లాక్ కలర్ కార్ నుంచి దిగే సీన్, సినిమా ప్రారంభంలో హీరోయిన్ ఇంటికి హీరో వెళ్లే సీన్, క్లైమాక్స్ లో సైగ చేసి చూపించే సీన్. ఇలా రణ్‌బీర్ చేసే ప్రతి సీన్‌ని ధోనితో చేయించాడు సందీప్. ఫుల్ ఫన్ ఎంటర్‌టైనర్‌గా ఉన్న ఈ స్పూఫ్ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.




Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.